రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
PRAJA TELEVISION
The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

Bhavani Publication Trust
https://prajatheerpudaily.com
APTEL/2001/5268

# ప్రజాతీర్పు

The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 25 | సంచిక : 19 | హైదరాబాద్ | శుక్రవారం 10 జనవరి 2025 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## లాస్ ఏంజెలెస్ కార్చిచ్చు.. నష్టం 5 లక్షల కోట్లు

3

## బయోటెక్నాలజీ పరిశోధనల్లో మైలురాయి



3



## ముగ్గురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్



# 7 గంటలు..50 ప్రశ్నలు

## ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్ విచారణ

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా-ఈ కార్ రేసింగ్ కేసులో ప్రధాన నిందితుడైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏసీబీ అధికారులు గురువారం సుదీర్ఘంగా విచారించారు. దాదాపు ఏడు గంటల పాటు సాగిన విచారణలో పలు ప్రశ్నలను ఏసీబీ దర్యాప్తు బృందం కేటీఆర్‌పై సంధించింది. ఏసీబీ ఇచ్చిన నోటీసు మేరకు ఉదయం పది గంటల తర్వాత కేటీఆర్ విచారణ కోసం బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి వచ్చారు.

### తిరిగి పిలుస్తామన్న ఏసీబీ అధికారులు

**హైదరాబాద్:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా-ఈ కార్ రేసింగ్ కేసులో ప్రధాన నిందితుడైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏసీబీ అధికారులు గురువారం సుదీర్ఘంగా విచారించారు. దాదాపు ఏడు గంటల పాటు సాగిన విచారణలో పలు ప్రశ్నలను ఏసీబీ దర్యాప్తు బృందం కేటీఆర్‌పై సంధించింది. ఏసీబీ ఇచ్చిన నోటీసు మేరకు ఉదయం పది గంటల తర్వాత కేటీఆర్ విచారణ కోసం బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి వచ్చారు. తన వెంట కోర్టు ఇచ్చిన అనుమతి మేరకు న్యాయవాదిని కూడా తీసుకొచ్చారు. కాగా, ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ఒక గదిలో, ఆయన తరఫు న్యాయవాదిని పక్క గదిలో ఉంచి

- మిగతా 2వ పేజీలో



## గ్రీన్‌ఛానల్ ద్వారా జీతాలు

- పంచాయతీ ఉద్యోగులకు ప్రతి నెలా అమలు
- దీనికోసం స్పష్టమైన విధానాన్ని అనుసరించాలి : సమీక్షలో సీఎం రేవంత్

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న ఉద్యోగుల జీతాలను ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ఇకపై నెల నెలా చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో 92,351 మంది ఉద్యోగులు పని చేస్తున్నారనీ, వీరికి ప్రతి నెలా రూ. 116 కోట్ల జీతాలు చెల్లించాల్సి ఉందని తెలిపారు. వీరందరికీ జీతాల చెల్లింపులో ఆలస్యం కాకుండా స్పష్టమైన విధానం అనుసరించాలని పంచాయతీ రాజ్, ఆర్థిక శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. గ్రీన్ ఛానెల్‌లో వీరికి

- మిగతా 2వ పేజీలో



## నీకు దమ్ముంటే లైడిటెక్టర్ పరీక్ష పెట్టు..

### సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్

**హైదరాబాద్ :** ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో అరపైసా కూడా అవినీతి జరగలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తేల్చి చెప్పారు. ఈ వ్యవహారంలో చర్చిం చేందుకు నీకు దమ్ముంటే లైడిటెక్టర్ పరీక్ష పెట్టు అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. ఏసీబీ ఆఫీసు నుంచి తెలంగాణ భవన్‌కు చేరుకున్న కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఆయనకు ఉన్న అవగాహన, ఆయనకు ఉన్న పరిమితమైన జ్ఞానంతో ఇందులో ఏదో కుంభకోణం జరిగింది అని అనుకుంటున్నారని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. పచ్చకామెర్ల వాడికి లోకమంతా పచ్చగనే కనబడ్డట్టు.. రేవంత్ రెడ్డి లాంటి దొంగకు అన్నింట్లో కూడా దొంగతనం జరుగుతది.. అన్నింట్లో పైసలు తింటరనే దిక్కుమాలిన ఆలోచన ఉండొచ్చు కానీ.. నేను ఒక్క పైసా అవినీతి చేయలేదు. నేను మళ్లీ

- మిగతా 2వ పేజీలో



## తప్పు జరిగింది.. క్షమించండి..

- టీటీడీలో ప్రక్షాళన జరగాలి
- వీఐపీ సంస్కృతి నుంచి బయటపడాలి
- సామాన్య భక్తులే ప్రాధాన్యం కావాలి
- అధికారుల వైఫల్యం వల్లే తొక్కిసలాట
- ఈవో, ఏఈవోలు బాధ్యత తీసుకోవాలి
- పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించింది
- తప్పునకు పూర్తి బాధ్యత వహిస్తున్నాం

**తిరుపతి:** టీటీడీ పాలక మండలికి సామాన్య భక్తులే ప్రాధాన్యం కావాలని, సమూలంగా ప్రక్షాళన జరిగితేనే అది సాధ్యమవుతుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తొక్కిసలాట ఘటనపై విచారణ జరుగుతోందని, భవిష్యత్తులో

- మిగతా 2వ పేజీలో




## ఏవియేషన్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

- డ్రోన్ హబ్‌గా మన ఓర్వకల్లు
- డీప్ టెక్నాలజీతో స్వర్ణాంధ్ర విజన్-2047 సాధ్యం
- కొత్త ఆలోచనలతో వస్తే స్టార్టప్‌గా ప్రోత్సాహం
- విశాఖ డీప్ టెక్నాలజీ సదస్సులో-2025 కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు

**విశాఖపట్నం :** ఆంధ్రప్రదేశ్‌ను ఏవియేషన్ హబ్‌గా మారుస్తామని, ఓర్వకల్లును డ్రోన్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని పౌర విమానయాన శాఖ

- మిగతా 2వ పేజీలో



## నేను ఊరుకొన్న.. ఆయన వదిలి పెట్టడు..

### సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు

**తిరుపతి :** తిరుపతి తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. కొంతమంది అధికారులు బాధ్యత లేకుండా పని చేయడం వల్లే.. తిరుపతిలో తొక్కిసలాట ఘటన చోటు చేసుకుందని ఆయన పేర్కొన్నారు. ఆ క్రమంలో డీఎస్పీ రమణ కుమార్‌తోపాటు గోశాల డైరెక్టర్ హరినాథరెడ్డిలను సస్పెండ్ చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. అలాగే ఎస్పీ సుబ్బారాయుడు, జేఈవో గౌతమీలపై బదిలీ వేటు వేస్తున్నామని తెలిపారు. తిరుపతి తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడి.. ఆసుపత్రిలో చికిత్స పొందుతోన్న క్షతగాత్రులను గురువారం సీఎం చంద్రబాబు పరామర్శించారు. అనంతరం సీఎం చంద్రబాబు

- మిగతా 2వ పేజీలో

# 7 గంటలు..50 ప్రశ్నలు

(మొదటి పేజీ తరువాయి)

విచారణ సాగించారు. ఆ గది నుంచి న్యాయవాదికి కేటీఆర్ కనిపించేలా ఏర్పాట్లు చేశారు. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ నిర్వహణ విషయంలో విదేశీ కంపెనీతో ఎలాంటి ఒప్పందాలు చేసుకున్నారు? అందుకు అనుసరించి న విధానాలు ఏమిటి? ఇందుకోసం రూ.55 కోట్లు సదరు కంపెనీకి బదిలీ చేయటానికి హెచ్ఎండీఏ మాజీ కార్యదర్శి అరవింద్ కుమార్‌కు ఆదేశాలు ఇచ్చారా? ఆదేశాలు మౌఖికమా లేక లిఖితపూర్వకమా? తదితర ప్రశ్నలతో కేటీఆర్ విచారణను ఏసీబీ అధికారులు ప్రారంభించినట్టు సమాచారం. విచారణ బృందానికి ఏసీబీ డైరెక్టర్ తరుణ్ జోషి నాయకత్వం వహించగా.. విచారణాధికారి డీఎస్పీ మాజిద్ ఖాన్‌తో పాటు మరో ఐదుగురు అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించినవారిలో ఉన్నారు. ముఖ్యంగా, ఫార్ములా-ఈ కార్ రేసింగ్ నిర్వహణ విషయంలో క్యాబినెట్ అనుమతిని తీసుకున్నారా? అందుకు అయ్యే వ్యయానికి సంబంధించి ఆర్థిక శాఖ నుంచి ముందస్తు అనుమతిని తీసుకున్నారా? అని కూడా ఏసీబీ ప్రశ్నించినట్టు తెలిసింది.

మొదటి సెషన్‌లో గ్రీన్‌కో కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్న మీరు.. రెండో సెషన్‌లో ఆ కంపెనీ తప్పుకున్నాక హెచ్ఎండీఏ భాగస్వా మ్యం చేసే సమయంలో క్యాబినెట్ అనుమతిని పొందారా? అని కూడా ప్రశ్నించినట్టు సమాచారం. ఈ-కార్ రేసింగ్ నిర్వహణ కోసం ఎఫ్ఈఓ విదేశీ కంపెనీతో ఎలాంటి ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు? అందుకోసం రూ.55 కోట్లను హెచ్ఎండీఏ నిధుల నుంచి సదరు కంపెనీకి బదిలీ చేయాలని అరవింద్ కుమార్‌కు ఆదేశాలిచ్చారా? అని కూడా ఏసీబీ ప్రశ్నించినట్టు తెలిసింది. ఒక విదేశీ కంపెనీకి ఇంత పెద్ద మొత్తంలో మన కరెన్సీని బదిలీ చేసే సమయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నుంచి అనుమతులు తీసుకోవాలని మీకు తెలియదా? అనే ప్రశ్నకు.. ఆ వ్యవహారాలను అధికారులు చూసుకుంటారని తాను భావించినట్టు కేటీఆర్ తెలిపారని సమాచారం. ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌ను ప్రోత్సహించటం వలన హైదరాబాద్ ప్రతిష్ట అంతర్జాతీయ స్థాయిలో పెరుగుతుందనీ, దానితో పాటు దానికి అనుబంధంగా ఈ-కార్ల తయారీకి హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని భావించానని ఈ సందర్భంగా కేటీఆర్ సమాధానమిచ్చినట్టు తెలిసింది. గ్రీన్‌కో కంపెనీ నుంచి



రూ.47 కోట్లను ఎలక్టోరల్ బాండ్ల రూపంలో ఏ విధంగా సేకరించారని ప్రశ్నించగా.. ఈ కంపెనీ నుంచి ఇతర రాజకీయ పార్టీలు కూడా బాండ్ల రూపంలో నిధులు పొందాయని కేటీఆర్ తెలిపినట్టు సమాచారం. అయితే, ఈ-ఫార్ములా కార్ రేసింగ్ కోసం ప్రభుత్వ నిధులను వెచ్చించి, తద్వారా ఎలక్టోరల్ బాండ్లను పొందారా? అని ఏసీబీ అధికారులు తిరిగి ప్రశ్నించారని తెలిసింది. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ నిర్వహణకు బిడ్డింగ్‌లకు పిలిచారా? ఇందుకు ఆ సమయంలో క్యాబినెట్ అనుమతిని తీసుకున్నారా? అని మరో ఏసీబీ అధికారి కేటీఆర్‌ను అడిగినట్టు తెలిసింది. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ నిర్వహణ పూర్తిగా మీ స్వంత నిర్ణయమా? ప్రభుత్వ ధనాన్ని వెచ్చించే విషయంలో క్యాబినెట్ సమిష్టి నిర్ణయం తీసుకుంటుంది కదా? మీరు ఆ నిబంధనలు పాటించలేదా? అని మరో అధికారి కేటీఆర్‌ను పూర్తిగా ప్రశ్నించినట్టు సమాచారం.

ఫార్ములా-ఈ కార్ రేసింగ్ నుంచి గ్రీన్‌కో కంపెనీ ఎందుకు తప్పుకున్నది? దాని స్థానంలో హెచ్ఎండీఏను భాగస్వామ్యం చేయటం కూడా మీ స్వంత నిర్ణయమేనా? అని ఏసీబీ అధికారుల ప్రశ్నించగా.. ఏం చేసినా హైదరాబాద్ ప్రతిష్టను పెంచటానికే చేశానని కేటీఆర్ సమాధానమిచ్చినట్టు తెలిసింది. ఉదయం పది గంటల నుంచి ప్రారంభమైన కేటీఆర్‌ను ప్రశ్నించే ప్రక్రియ సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది. మధ్యలో గంటన్నరపాటు భోజన విరామమిచ్చారు. కేటీఆర్ ఇచ్చిన ప్రతి సమాధానాన్నీ రికార్డు చేసిన అధికారులు.. ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌కు సంబంధించిన ఒప్పంద పత్రాలు, లిఖిత ఆదేశాలు, ఐఓబీ బ్యాంకు నుంచి ఎఫ్ఈఓకు పౌండ్ల రూపంలో బదిలీ అయిన రూ.55 కోట్లకు సంబంధించిన పత్రాలను కొన్నింటినీ ఏసీబీ అధికారులు తమ ఎదుట పెట్టుకొని కేటీఆర్‌ను ప్రశ్నించినట్టు తెలిసింది. అదే సమయంలో, ఫార్ములా-ఈ కార్ రేసింగ్ నిర్వహణలో జరిగిన కోట్ల రూపాయల నిధుల దుర్వినియోగానికి సంబంధించి ప్రస్తుత హెచ్ఎండీఏ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఇచ్చిన ఫిర్యాదుతో పాటు అరవింద్ కుమార్ విచారణలో తేలిన అంశాలను కూడా దృష్టిలో ఉంచుకొని కేటీఆర్‌పై దాదాపు 50కి పైగా ప్రశ్నలను సంధించారని సమాచారం. కాగా, కొన్ని సందర్భాల్లో ఈ కేసు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైందనీ, ఇందులో తాను ఎలాంటి పొరపాట్లకు పాల్పడలేదనీ, రాజకీయ ఒత్తిడితోనే కేసు పెట్టారని కేటీఆర్.. అధికారుల ముందు వ్యాఖ్యానించినట్టు తెలిసింది.

### నేడు బీఎల్ఎన్ రెడ్డి విచారణ

చివరిలో తమకు మరిన్ని అనుమానాలున్నాయనీ, కొన్ని పత్రాలను పరిశీలించాక అవసరమైతే తిరిగి విచారణకు పిలుస్తామని ఏసీబీ అధికారులు కేటీఆర్‌కు చెప్పారని సమాచారం. కేటీఆర్ ప్రతీ వ్యాఖ్యలను రికార్డు చేసిన అధికారులు.. ఆయన నుంచి చివరగా సంతకం కూడా తీసుకున్నట్టు తెలిసింది. ఈ కేసులో మూడో నిందితుడైన హెచ్ఎండీఏ అప్పటి చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిని ఏసీబీ నేడు(శుక్రవారం) విచారించనున్నది.



# నీకు దమ్ముంటే లైడిటెక్టర్ పరీక్ష పెట్టు..

(మొదటి పేజీ తరువాయి)

చెబుతున్నా. రేవంత్ రెడ్డి గారు మీరు రేపు రండి.. లేదంటే మీరు మీ జూబ్లీహిల్స్ ప్యాలెస్‌కు రమ్మంటే వస్తా. ఇద్దరం కూర్చుందాం.. నువ్వు లై డిటెక్టర్ పెట్టు. ఓపెన్ లైవ్ కెమెరాలు పెట్టుండ్రి. నేను మాట్లాడుతా.. నువ్వు మాట్లాడు. ఎవడు దొంగనో.. ఎవడు దొరనో.. రాష్ట్ర ప్రజలు, దేశ ప్రజలు చూస్తరు. తేల్చుకుందాం.. పాపం ఈ బంద్ కెమెరాల్లల అధికారులను చంపుడు.. వాళ్లను సతాయించుడు ఎందుకు.. నువ్వు లైడిటెక్టర్ పరీక్ష పెట్టు.. తప్పకుండా వస్తాను అని కేటీఆర్ స్పష్టం చేశారు.

### పాడిందే పాటరా అన్నట్టు.. అడిగిందే అడిగిండ్రు..

రేవంత్ రెడ్డికి ఒక్కటే చెబుతున్నా.. ఈ దొంగ కేసులు, లొట్టపీస్ కేసులు నిలవవు. నీకు దమ్ముంటే లైడిటెక్టర్ పరీక్ష పెట్టు.. నువ్వు రా.. నేను వస్తా. ఇద్దరం కూర్చుందాం.. రాష్ట్ర ప్రజలు నిర్ణయిస్తారు ఎవరు కరెక్ట్ అనేది చూద్దాం. ఇక ఏసీబీ అధికారులు అడిగిందే అడిగిండ్రు.. పాడిందే పాటరా అని ఓ పాత సామెత ఉంది కదా.. గంతే తప్ప అందులో ఏం లేదు.. విషయం లేదు.. మన్ను లేదు. వాళ్లు ఎప్పుడు రమ్మంటే అప్పుడు వెళ్తా.. మళ్లీ విచారణకు రావాలని వారేమీ చెప్పలేదు అని కేటీఆర్ తెలిపారు.

# ఏవియేషన్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు చెప్పారు. విశాఖపట్నంలోని వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్ ఎరీనాలో జరుగుతున్న రెండు రోజుల ఏపీ డీప్ టెక్నాలజీ సదస్సు-2025కు ఆయన గురువారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయులు అత్యధిక సంఖ్యలో విమాన ప్రయా ణం చేస్తున్నా సొంతంగా ప్రయాణికుల విమానం తయారు చేసుకోలేని స్థితిలో ఉన్నామని, రాబోయే ఐదేళ్లలో ఆ లోటు తీర్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. "ఇప్పుడు ఐటీ రంగంలోకి డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటివి అనేకం వచ్చాయి. ఈ టెక్నాలజీని ఉపయోగించని రంగం లేదు. ప్రపంచ సమస్యలకు ఏ మారుమూల ప్రాంతం నుంచైనా టెక్నాలజీతో పరిష్కారాలు చూపించవచ్చు. ఏపీ కూడా అందులో అగ్రస్థానంలో ఉండాలి. ముఖ్యమంత్రి కలగంటున్న విజన్-2047 స్వర్ణాంధ్ర సాధ్యం కావాలంటే దానికి డీప్ టెక్నాలజీ బాగా ఉపయోగపడుతుంది. విమానయాన రంగం గత పదేళ్లలో ఎంతగానో అభివృద్ధి సాధించింది. భూమి అందుబాటులో ఉంటే ఏడాదిన్నర కాలంలో ప్రపంచస్థాయి విమానాశ్రయం నిర్మించే స్థితికి భారతదేశం చేరింది. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి సంబంధించి ఎవరికి కొత్త ఆలోచనలు వచ్చినా వాటిని స్టార్ట్‌ప్స్‌గా స్వీకరిస్తాం. ఇదే వేదికపై నుంచి ఆహ్వానిస్తున్నాం. వంద శాతం దేశీయ డ్రోన్ల తయారీని ప్రోత్సహిస్తున్నాం. దీనికి ప్రత్యేకంగా పీఎల్ఐ పథకం పెట్టి రూ.120 కోట్లు కేటాయించాం. డ్రోన్ పరికరాల దిగుమతిపై నిషేధం కూడా విధించాం" అని రామ్మోహన్ తెలిపారు. ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఎస్‌టీపీఐ అదనపు డైరెక్టర్ సతీశ్, సదస్సు నిర్వాహకులు శ్రీధర్ కొసరాజు పాల్గొన్నారు. ప్రపంచంలో పూర్తిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పనిచేసే తొలి ప్రత్యేక ఆర్థిక మండలి (ఏఐ-ఎసఈజెడ్) విశాఖపట్నంలోని ఏపీ మెడ్‌టెక్ జోన్‌లో ఉందని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, వ్యవస్థాపక సీఈఓ జితేంద్రశర్మ తెలిపారు. డీప్ టెక్నాలజీ సదస్సు-2025లో ఆయన మాట్లాడారు. కోవిడ్ సమయంలో ప్రపంచంలో రోజుకు 12 లక్షల ఆర్‌టీపీసీఆర్ కిట్లు వినియోగించగా, అందులో 11 లక్షలు మెడ్‌టెక్ జోన్‌లో తయారైనవి అని చెప్పారు. దీనికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆయన విజన్ కారణమన్నారు. ప్రపంచంలో సీటీ స్కానర్ తయారీ కంపెనీలు 4 ఉంటే ఒకటి ఇక్కడే ఉందన్నారు. అందుబాటులో ఉన్న వైద్యుల సహకారంతో 5జీ టెక్నాలజీ ద్వారా టెలీ సర్జరీ చేయడానికి అవసరమైన సాంకేతికతను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఏఐతో వైద్య రంగంలో మెరుగైన సేవలు అందించవచ్చునని విజయవాడ రమేశ్ ఆస్పత్రుల అధినేత డాక్టర్ రమేశ్ పోతినేని చెప్పారు. ఏపీ డీప్ టెక్నాలజీ సదస్సులో 'వియర్‌బుల్ డివైజెస...ప్రివెంటివ్ హెల్త్‌కేర్, ఏఐ బేస్డ్ పర్సనల్ మెడికేషన్' అనే అంశంపై గురువారం జరిగిన చర్చలో ఆయన పాల్గొన్నారు. దేశంలోనే మొదటిగా ఏఐను ఉపయోగించి వైద్యసేవలను మెరుగుపరిచిన ఘనత తమకు దక్కుతుందన్నారు. టెలీ-ఐసీయూ సిస్టమ్‌కు ఏఐను అనుసంధానం చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా రోగులకు పర్యవేక్షిస్తూ అవసరమైన మందులను అందిస్తున్నామన్నారు. ఏపీకి మళ్లీ పూర్వ వైభవం వచ్చిందని, విజన్-2047కు సంపూర్ణ సహకారం అందిస్తామని ఎన్‌ఆర్ఐ, సింగపూర్ నివాసి ఆనంద్ గోవిందలూరి తెలిపారు. గురువారం డీప్ టెక్నాలజీ సదస్సు ప్రాంగణంలో 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో మాట్లాడుతూ, స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఏపీ అమలుచేస్తున్న ఐటీ పాలసీ ప్రోత్సాహకరంగా ఉందన్నారు. సింగపూర్‌లో వెంచర్ కేపిటలిస్టగా సేవలందిస్తున్న 'గోవిన్ కేపిటల్స్' ఏపీలో డిజిటల్ హెల్త్, ఎడ్యుకేషన్ స్టార్ట్‌పలకు పెట్టుబడి సహకారం అందిస్తుందన్నారు. ఏపీ డీప్ టెక్నాలజీ సదస్సులో రోబో డాగ్ సందడి చేసింది. పైటెక్ సంస్థ ప్రదర్శించిన ఈ సాంకేతిక శునకం అందరినీ ఆకట్టుకుంది. ఏఐతో పనిచేసే ఈ రోబో డాగ్‌ను రిమోట్ కంట్రోల్‌తో నియంత్రించవచ్చు. ఇది నడుస్తుంది. పరుగెడుతుంది. డ్యాన్స్ చేస్తుంది. ఈ శునకాలను నిఘా అవసరాలకు ఉపయోగించుకోవచ్చునని నిర్వాహకులు తెలిపారు. వీటికి అమర్చిన కెమెరాల ద్వారా అది ఎక్కడికి వెళితే.. అక్కడి దృశ్యాలను అందిస్తుందన్నారు. అమెరికా అధ్యక్షుడిగా ఎంపికైన ట్రంప్ ఇలాంటి 250 రోబో డాగ్‌లను తన భవనంలో సెక్యూరిటీ కోసం ఉపయోగించారని నిర్వాహకులు తెలిపారు. వీటివిలువ రూ.2 లక్షల నుంచి రూ. 2.5 లక్షల వరకు ఉంటుందన్నారు.

# గ్రీన్‌ఛానల్ ద్వారా జీతాలు

(మొదటి పేజీ తరువాయి)



జీతాలు చెల్లించాలని చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. మాజీ మంత్రి జానారెడ్డి, మంత్రులు సీతక్క, కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే. కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం బిల్లులను త్వరగా చెల్లించాలని ఆయన ఆదేశించారు. గతేడాది ఏప్రిల్ నుంచి దాదాపు 1.26 లక్షల ఉపాధి పనులు జరిగాయనీ, .. వీటికి సంబంధించిన మొత్తం బిల్లులను చెల్లించాలన్నారు. కేంద్రం నుంచి పంచాయతీలకు విడుదల అయ్యే నిధులు ఎప్పటికప్పుడు గ్రామాల అభివృద్ధికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ, ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకాల ద్వారా కేంద్రం నుంచి రావాల్సిన నిధులను ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు రాబట్టుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు.

## నేను ఊరుకొన్న..
# ఆయన వదిలి పెట్టడు..

(మొదటి పేజీ తరువాయి)



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. ఈ ఘటనపై జ్యూడీషియల్ విచారణ జరుపుతామని స్పష్టం చేశారు. తిరుపతిలో బాధాకరమైన ఘటన చోటు చేసుకొందన్నారు. ఈ తొక్కిసలాట ఘటన తన మనస్సును కలచి వేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. తిరుమల పవిత్రత కాపాడే బాధ్యత అందరిపైన ఉందని స్పష్టం చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతోన్న క్షతగాత్రులను పరామర్శించానని ఆయన వివరించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతాని తెలిపారు. తిరుమల దివ్య క్షేత్రమని.. దాని పవిత్రతను కాపాడుతామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ తొక్కిసలాట ఘటనపై ఈ రోజు కొన్ని నిర్ణయాలు తీసుకున్నామన్నారు. అలాగే ఉన్నతాధికారులకు కొన్ని సూచనలు సైతం చేశామని చెప్పారు. తిరుపతిలో రాజకీయాలు చేసేందుకు వీలు లేదని ఈ సందర్భంగా ఆయన కుండ బద్దలు కొట్టారు. ఇలాంటి ఘటనలు జరగ కూడదని ఓ భక్తుడిగా తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. తెలిసి చేసినా.. తెలియక చేసినా తప్పు తప్పేనని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అనాలోచిత నిర్ణయాలతో దేవుడిని అప్రతిష్టపాలు చేయొద్దని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు. ఈ తొక్కిసలాట ఘటనపై ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నానన్నారు. అలాగే ఈ ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఇక ఈ తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన వారికి రూ. 5 లక్షలు.. అదే విధంగా స్వల్ప గాయాలైన వారికి రూ. లక్ష చొప్పున పరిహారం అందిస్తామని ప్రకటించారు. ఈ ఘటనలో 33 మంది భక్తులకు గాయాలయ్యాయన్నారు. చికిత్స పొందుతున్న భక్తులందరికీ వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తామని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

# తప్పు జరిగింది.. క్షమించండి..

(మొదటి పేజీ తరువాయి)

ఏ ఆలయంలోనూ ఇలాంటివి జరగకుండా చర్యలు చేపడతామన్నారు. టీటీడీలో ఈ ఘటన జరగడం వ్యక్తిగతంగా తనను చాలా బాధపెట్టిందని, క్షమాపణలు చెబుతున్నానని అన్నారు. తిరుపతిలో జరిగిన దుర్ఘటనలో గాయపడిన క్షతగాత్రులను గురువారం స్విమ్స్‌లో ఆయన పరామర్శించారు. తొక్కిసలాట ఎలా జరిగింది? ఆ సమయంలో అక్కడి పరిస్థితులు ఎలా ఉన్నాయో వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి బయట మీడియాతో మాట్లాడారు. టీటీడీ చైర్మన్, ఈవో, ఏడీఈవోల మధ్య గ్యాప్ ఉన్నట్టు తెలుస్తోందన్నారు. మృతుల కుటుంబాల ఇళ్లకు పాలకమండలి సభ్యులు వెళ్లి పరామర్శించాలని సూచించారు. 'కొండపై వీఐపీ సంస్కృతి ఆగిపోవాలి. అక్కడి అధికారులు కామన్‌మ్యాన్ ఫోకస‌కు రావాలి. ఏకాదశి టోకెన్ల జారీలో 1100 మంది పోలీసులు, వంద మందికి పైగా పోలీస్ అధికారులు బందోబస్తు చేసినా ఇలాంటి దుర్ఘటన జరగడం విచారకరం. పోలీసులు ఉన్నారా? అంటే ఉన్నారు. ఇలాంటి తొక్కిసలాటలు జరిగినప్పుడు సహాయక చర్యలు ఎలా ఉండాలి? అనే డిజాస్టర్ మేనేజ్మెంట్ కనిపించలేదు. క్రౌడ్ మేనేజ్మెంట్ ఇప్పటికీ పోలీసులకు అలవాటు కాలేదు. నా కళ్లముందు ఇప్పుడే చూశా. మీడియా సమావేశం పెట్టేందుకు జనసమూహం లేకుండా చూడాలని డిప్యూటీ సీఎంగా బాధ్యత తీసుకుని పోలీసులకు చెబితే కానీ జనాన్ని నియంత్రించలేకపోతున్నారు. గరుడసేవలో 4 లక్షల మంది భక్తులు వస్తే ఎలాంటి దుర్ఘటనలు



జరగనప్పుడు, బైరాగపట్టెడ కేంద్రంలో 2,500 మంది వస్తే ఎందుకు జరిగింది? ఈవో, ఏడీఈవోలు బాధ్యత తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన పాలకమండలి ఇది. భక్తులకు మెరుగైన సేవలందించడం మీ బాధ్యత. ఈ రోజు టీటీడీ అధికారులు విఫలమయ్యారు. మీరు సరిగ్గా చేయకపోవడం వలనే సీఎంతో పాటు నేను, ప్రభుత్వం మాట పడాల్సి వస్తోంది. తప్పు జరిగింది కాబట్టి పూర్తి బాధ్యత వహిస్తున్నాం. ప్రభుత్వం నుంచి టీటీడీ బోర్డు సభ్యుడు, పోలీస్ అధికారులు క్షమాపణ చెప్పి సంతాపం ప్రకటించాలి. తెల్లవారుజామున ఇచ్చే టికెట్ల కోసం ఎందుకు అన్ని గంటల పాటు కూర్చోబెట్టారు. తప్పు ఎక్కడ జరిగింది? పోలీసులు సకాలంలో ఎందుకు స్పందించలేదు? బైరాగపట్టెడ కేంద్రంలో ఎందుకు లైట్లు ఏర్పాటు చేయలేదు? భవిష్యత్తులో తొక్కిసలాట ఘటనలు జరగకుండా చూస్తాం. టీటీడీ అధికారులూ.. మనకు కావాల్సింది సగటు భక్తుడు ప్రశాంతంగా దర్శనం చేసుకుని క్షేమంగా ఇంటికి వెళ్లడం. ఇప్పటికైనా మేల్కొండి' అని పవన్ అన్నారు.

# ఈ నెల 10న ముక్కోటి ఏకాదశి ఉత్సవం.. సమీక్ష నిర్వహించిన ఈవో

ఈ నెల 10న నిర్వహించనున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవంతో పాటు పుష్పార్చన ఏర్పాట్లపై శ్రీశైలం దేవస్థానం ఈవో శ్రీనివాసరావు సమీక్ష నిర్వహించారు. లోక కల్యాణం కోసం జరిపే ఉత్సవం, పుష్పార్చన ఆయా కైంకర్యాలన్నీ స్వామిఅమ్మవార్లకు పరిపూర్ణంగా జరిపించాలని వైదిక సిబ్బందికి సూచించారు. పూజలను సంబంధించిన సమయ పాలన పాటించాలని ఆదేశించారు. ఉదయం జరుగనున్న స్వామిఅమ్మవార్ల గ్రామోత్సవానికి జరిపే ఏర్పాట్లు ఎలాంటి లోటులేకుండా ఉండాలని ఆలయ, ఇంజినీరింగ్, భద్రతా విభాగాలను ఆదేశించారు. భక్తులు క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని క్యూ కాంప్లెక్స్ విభాగాన్ని ఆదేశించారు. ముఖ్యంగా సమయానుసారంగా క్యూలైన్లలో మంచినీరు, అల్పాహారాన్ని అందించాలన్నారు. ఆలయం, క్యూ కాంప్లెక్సు విభాగాలు పరస్పర సమన్వయంతో భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించాలని సూచించారు. అదేవిధంగా పుష్పార్చనకు సంబంధించి అక్కమహాదేవి అలంకార మండపంలో అవసరమైన వేదిక ఏర్పాట్లు చేయాలని చెప్పారు.



## 10% తగ్గనున్న వరి ఉత్పత్తి భారత్‌పై వాతావరణ మార్పుల ప్రభావం

భారత్‌లో వాతావరణ మార్పుల ప్రభావం వల్ల భవిష్యత్తులో వరి, గోధుమల దిగుబడులు 6-10 శాతం తగ్గుతాయని భారత వాతావరణ విభాగం(ఐఎమ్‌డీ) అంచనా వేసింది. ఇది చౌక ధరల ఆహారంపై ఆధారపడిన లక్షలాది మందిని ప్రభావితం చేస్తుందని పేర్కొంది. వాతావరణ మార్పుల కారణంగా సముద్ర జలాలు వేడెక్కి చేపల లభ్యత తగ్గిపోతుందని, ఇది మత్స్యకారుల జీవనోపాధిపై ప్రభావం చూపుతుందని ఐఎండీ సీనియర్ అధికారులు తెలిపారు. సముద్ర జలాలు ఉపరితలంలో వేడెక్కడం వల్ల చేపలు సముద్రం లోపలికి వెళ్లిపోతుండటమే ఇందుకు కారణమని వారు వెల్లడించారు. జాతీయ ఆవిష్కరణల సంస్థ అంచనా ప్రకారం వరి దిగుబడి 2050 నాటికి 7 శాతం, 2080 నాటికి 10 శాతం తగ్గనుంది. అలాగే 2100 నాటికి దేశంలో గోధుమల దిగుబడి 6-25 శాతం తగ్గనుంది. హిమాలయాల్లో మంచు కరగడం పెరుగుతున్నదని, మంచు పేరుకోవడం తగ్గుతున్నదని%ా% పశ్చిమ అలజడులే ఇందుకు కారణమని ఐఎండీ డీజీ మృత్యుంజయ మహాపాత్ర అన్నారు. నీటి లభ్యత తగ్గిపోనుండటం వల్ల దాని ప్రభావం భారత్, చైనాలోని 200 కోట్ల మంది ప్రజలపై పడుతుందని ఆయన హెచ్చరించారు.

## జర్నలిస్టు కేసులో బహిరంగ క్షమాపణ చెప్తా అవసరమైతే పరిహారం కూడా చెల్లిస్తా: మోహన్‌బాబు



జర్నలిస్ట్‌పై దాడి కేసులో నటుడు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరుచేసింది. ఆయనపై చర్యలూ తీసుకోరాదని తెలంగాణ పోలీసులను ఆదేశించింది. తెలంగాణ హైకోర్టు తన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించడాన్ని సవాలు చేస్తూ మోహన్‌బాబు దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సుధాంశు ధూలియా, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. మోహన్‌బాబు పిటిషన్‌పై పోలీసులు స్పందనను తెలియజేయాలని ఆదేశిస్తూ విచారణను 4 వారాలు వాయిదావేసింది. మోహన్‌బాబు తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ.. మోహన్‌బాబుతో గొడవపడిన ఆ యన కుమారుడు మీడయా సిబ్బందితో తండ్రి ఇంటికి వచ్చాడని తెలిపారు. ఉద్రిక్తతతో ఆవేశానికి గురైన మోహన్‌బాబు జర్నలిస్టుపైకి మైక్ విసిరాడని చెప్పారు. ఆయన తన తప్పును గ్రహించారని, బహిరంగంగా క్షమాపణ చెప్పేందుకు, అవసరమైతే బాధితుడికి పరిహారం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. గాయపడిన జర్నలిస్టును పరామర్శించేందుకు మోహన్‌బాబు దవాఖానకు వెళ్లారని, మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు నమోదైందని తెలిపారు.

## రైతు డిజిటల్ ఐడీలు తప్పనిసరి పీఎం కిసాన్ కొత్త లబ్ధిదారులపై కేంద్రం నిర్ణయం



రైతులకు పీఎం-కిసాన్ కింద అందించే రూ.6 వేల ఆర్థిక సాయంపై వ్యవసాయ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పథకంలోకి కొత్తగా చేరాలనుకునే లబ్ధిదారులు రైతు డిజిటల్ ఐడీలను తప్పనిసరిగా కలిగి ఉండాలని ప్రకటించింది. జనవరి 1 నుంచి దరఖాస్తు చేస్తున్న వారికి ఈ నిర్ణయం వర్తిస్తుందని తెలిపింది. ఇందుకోసం భూరికార్డుల కంప్యూటరీకరణ చేయాలని, తప్పనిసరిగా సాగుదారుల పేర్లు రికార్డుల్లో ఉండేలా చూడాలని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. డిజిటల్ ఐడీలు లేకపోయినా ఇప్పటికే పీఎం-కిసాన్ అందుకుంటున్న పాత లబ్ధిదారులకు పథకం కొనసాగుతుంది. దేశంలోని రైతులందరికీ 'కిసాన్ పెహ్‌చాన్ పత్ర' పేరుతో కేంద్రం డిజిటల్ ఐడీలు ఇస్తున్నది. ఇందులో రైతుల పేర్లు, భూకమతానికి సంబంధించిన వివరాలు, పండించే పంటలు, ఇతర వ్యవసాయ సంక్షేమ పథకాల వివరాలు ఉంటాయి.

## యూఎస్‌ను 'మెక్సికన్ అమెరికా' అని పిలిస్తే..? ట్రంప్‌కు మెక్సికో అధ్యక్షురాలు కౌంటర్



ఇటీవలే జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నెల 20వ తేదీన యూఎస్ అధ్యక్షుడిగా రెండోసారి శ్వేతసౌధంలోకి అడుగుపెట్టబోతున్నారు. అయితే, అధ్యక్ష బాధ్యతలు స్వీకరించకముందే ట్రంప్ వ్యవహారశైలి ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారుతోంది. ముఖ్యంగా పొరుగు దేశాలపై ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారుతున్నాయి. కెనడా, గ్రీన్‌లాండ్, పనామా కెనాల్ తమకేనంటూ ఆయన చేస్తున్న ప్రకటనలు వివాదాస్పదంగా మారాయి. ఇక అదేవిధంగా గల్ఫ్ ఆఫ్ మెక్సికో ను 'గల్ఫ్ ఆఫ్ అమెరికా' గా మారుస్తానంటూ వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలపై మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ తాజాగా స్పందించారు. తామెందుకు అమెరికాను 'మెక్సికన్ అమెరికా' అని పిలవకూడదంటూ ట్రంప్‌కు గట్టి కౌంటర్ ఇచ్చారు. బుధవారం విలేకరు సమావేశంలో మాట్లాడుతూ.. 17వ శతాబ్దంలో ఉత్తర అమెరికాను 'మెక్సికన్ అమెరికా' అని పిలిచేవారని గుర్తుచేశారు. గల్ఫ్ ఆఫ్ మెక్సికోను ఐక్యరాజ్య సమితి గుర్తించిందన్న విషయాన్ని మర్చిపోవద్దంటూ పరోక్షంగా ట్రంప్‌ను ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. 'మనమెందుకు యూఎస్‌ను 'మెక్సికన్ అమెరికా' అని పిలవకూడదు..?' అని ప్రశ్నించారు. ఇది వినడానికి బాగుంది కదా అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన ట్రంప్.. తాను అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మొదటిరోజే కెనడా, మెక్సికో, చైనా వస్తువులపై భారీ సుంకాలు విధిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికాలోకి అక్రమ వలసలు, మాదక ద్రవ్యాల స్మగ్లింగ్ నివారణకు ఇవి సహాయపడతాయని ఆయన చెప్పారు. మెక్సికో, కెనడాల నుంచి వచ్చే ప్రతి వస్తువుపై 25 శాతం సుంకం విధించే ఉత్తర్వులపై జనవరి 20 సంతకం చేస్తానని ట్రంప్ చెప్పారు. ఫెంటానిల్ స్మగ్లింగ్‌ను చైనా అరికట్టే వరకు ఆ దేశం నుంచి వచ్చే వస్తువులపై అదనంగా 10 శాతం సుంకం విధించాలనుకుంటున్నట్లు తెలిపారు.

# లాస్ ఏంజెలెస్ కార్చిచ్చు.. నష్టం 5 లక్షల కోట్లు

- ఐదుగురి దుర్మరణం..
- 1.37 లక్షల మంది తరలింపు
- వేగంగా విస్తరిస్తున్న మంటలు..
- నేడూ గాలులు
- బైడెన్ కుమారుడు హంటర్ నివాసం కూడా దగ్ధం
- హాలీవుడ్‌కు ముప్పు.. ఆస్తులు
- కోల్పోయిన స్టార్లు
- ఆస్కార్ వేడుకపై నీలినీడలు..
- క్రీడా టోర్నీలు రద్దు



వాషింగ్టన్ : అమెరికాలోని లాస్ ఏంజెలెసలో కార్చిచ్చు అదుపులోకి రావడం లేదు. పాలిసాడ్స్ ఫైర్.. ఈటన్ ఫైర్.. సన్‌సెట్ ఫైర్.. ఇలా వేర్వేరు పేర్లతో ఆరు చోట్ల కార్చిచ్చు రగులుతూనే ఉంది. రెండ్రోజుల వ్యవధిలో వేల ఎకరాలు ఆహుతవ్వగా.. హాలీవుడ్ కొండలను అగ్ని చుట్టుముట్టింది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కుమారుడు సహా.. పలువురు హాలీవుడ్ స్టార్ల ఇళ్లు బుగ్గిపాలవ్వగా.. ఐదుగురు పౌరులు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. గురువారం రాత్రి కడపటి వార్తలందేసరికి 2 వేలకు పైగా ఆవాసాలు దగ్ధమయ్యాయని, ఆస్తులు, వనరుల నష్టం విలువ రూ.5 లక్షల కోట్లు(57 బిలియన్ డాలర్లు)గా ఉంటుందని గుర్తించినట్లు తెలిపారు. 1.37 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు. శుక్రవారం ఈ ప్రాంతంలో గాలుల వేగం మరింత ఎక్కువగా ఉంటుందని, కార్చిచ్చు ఇతర ప్రాంతాలకు విస్తరించే ప్రమాదముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. లాస్ ఏంజెలెస్ కార్చిచ్చులో అతిపెద్దదైన పాలిసాడ్స్ ఫైర్ కారణంగా 15,800 ఎకరాలు, ఈటన్ ఫైర్ వల్ల ఆల్టడేన, పసాడెనా ప్రాంతాల్లోని 10 వేల ఎకరాలు, సన్‌సెట్ ఫైర్ 5 వేలకు పైగా ఎకరాలు, హురెస్ట్ ఫైర్ సైల్మర్‌లో 700 ఎకరాలు, లిడియా ఫైర్ 340 ఎకరాలను బుగ్గిపాలు చేయ గా.. ఉడ్లీ ఫైర్‌ను అగ్నిమాపక సిబ్బంది అదుపులోకి తీసుకొచ్చారు. సన్‌సెట్ ఫైర్ ప్రస్తుతం హాలీవుడ్ కొండలను చుట్టముట్టిందని, వేగంగా విస్తరిస్తోందని, హెలికాప్టర్ల ద్వారా నీటిని చిమ్ముతున్నా అదుపులోకి రావడం లేదని అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం(గురువారం రాత్రి కడపటి వార్తలందేసరికి) హాలీవుడ్‌కు 8 మైళ్ల దూరంలో మంటలు కొనసాగుతున్నాయి. స్టూడియో సిటీ, రన్‌యాన్‌కెనాన్‌లో పలు ఇళ్లు దగ్ధమయ్యాయి. రియాల్టీ టీవీ స్టార్ పారిస్ హిల్టన్, నటులు యూజిన్ లెవీ, బిల్లి క్రిస్టల్, జాన్ గుడ్‌మన్ ఇళ్లు కూడా దగ్ధమయ్యాయి. స్టూడియోసిటీ పరిసరాల్లో చాలామంది సినీతారలు ఇళ్లను, సంపదను కోల్పోయారు. ఇప్పటి వరకు 2 వేల ఇళ్లు (లగ్జరీ విల్లాలు కలిపి) బుగ్గిపాలవ్వగా, రూ.5లక్షల కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అధికారులు లెక్కతేల్చారు. ఈ నష్టం ఇంకా ఎక్కువగా ఉంటుందని, 2005లో నెలకొన్న కార్చిచ్చు తర్వాత ఇదే అతిపెద్ద వినాశకారిగా ఉందని పేర్కొన్నారు. 1.37 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని, ఈ ప్రాంతంలో గాలిలో నాణ్యత(ఏక్యూఐ) దారుణంగా ఉందని వివరించారు. మాలిబు మొదలు.. శాన్ డియాగో కౌంటీ వరకు దక్షిణ కాలిఫోర్నియాలో 1.6 కోట్ల జనాభా ఉంటుం ది. ఈ ప్రాంతాలకు అధికారులు రెడ్ అలెర్ట్ ప్రకటించారు. గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం రాత్రి వరకు 'శాంటాఅనా' గాలులు బలంగా వీస్తాయని, దీంతో.. పరిస్థితులు మరింత జటిలంగా మారే ప్రమాదాలున్నాయని హెచ్చరించారు. ఈ హెచ్చరికలతో హాలీవుడ్‌లో జరగనున్న ఆస్కార్ వేడుకలపై నీలినీడలు కమ్ముకున్నాయని, పలు క్రీడలు(లీగ్‌లు), సాంస్కృతిక కార్యక్రమాలకు బ్రేకులు పడ్డాయని అమెరికా పత్రికలు పేర్కొన్నాయి. మాలిబులో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ కుమారుడు హంటర్ బైడెన్ ఇల్లు కూడా అగ్నికి ఆహుతైంది. ఈ లగ్జరీ ఇంటిని 1950లో నిర్మించారు. అయితే.. ఈ ఘటనపై తనకు సమాచారం లేదని బైడెన్ తెలిపారు.

## ముగ్గురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్

### ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు



భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు. ఈ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా-బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లో గురువారం జరిగింది. గుండ్రాతిగూడెం-పల్లిగూడెం అడవుల్లో భద్రతా దళాలు సెర్చింగ్ ఆపరేషన్స్ నిర్వహించాయి. ఈ క్రమంలో వారికి మావోయిస్టులు తారసపడి కాల్పులు జరిపారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా దళాలు ఎదురు కాల్పులకు దిగారు. ఇరువర్గాల మధ్య రెండు గంటల వ్యవధిలో రెండు, మూడుసార్లు ఎదురు కాల్పులు జరిగాయి. కాసేపటికి జవాన్ల ధాటికి తాళలేక మావోయిస్టులు దట్టమైన అటవీ మార్గంలోకి పారిపోయారు. ఘటనా స్థలం నుంచి ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలతోపాటు తుపాకులు, ఇతర మారణాయుధాలు, వస్తు సామగ్రిని జవాన్లు స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో క్యాడర్ ఉన్న మావోయిస్టులు ఉన్నట్లు తెలుస్తోంది.

## కుమార్తె చదువు బాధ్యత తల్లిదండ్రులదే ఖర్చులను తల్లిదండ్రులే భరించాలి



చదువుకోవడానికి అయ్యే ఖర్చులను తల్లిదండ్రుల నుంచి పొందే హక్కు కుమార్తెలకు ఉందని సుప్రీంకోర్టు చెప్పింది. ఇది కుమార్తెలకు గల తోసిపుచ్చలేని, చట్టబద్ధంగా అమలు చేయదగిన, ప్రామాణిక హక్కు అని వివరించింది. భార్యాభర్తలు విడిపోయిన కేసులో, వారి కుమార్తె ఐర్లాండ్‌లో చదువుకుంటున్నారు. భర్త తన భార్యకు, కుమార్తెకు కలిపి రూ.73 లక్షలు చెల్లించేందుకు అంగీకరించారు. ఈ సొమ్ములో రూ.43 లక్షలు తన కుమార్తె చదువు ఖర్చుల కోసం ఇస్తున్నట్లు తెలిపారు. భార్య రూ.30 లక్షలు స్వీకరించారు. భార్యాభర్తలిద్దరూ వేర్వేరుగా జీవిస్తున్నారు. కుమార్తె కోసం తండ్రి రూ.43 లక్షలు పంపించగా, ఆమె తిరస్కరించింది. ఈ సొమ్మును తీసుకునేందుకు చట్టబద్ధ హక్కు కుమార్తెకు ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది.

## నిజ్జార్ హత్య కేసు.. నలుగురు భారతీయులకు కెనడా కోర్టు బెయిల్



ఖలిస్తానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జార్ హత్య కేసులో నిందితులుగా ఉన్న నలుగురు భారతీయులకు ఇవాళ కెనడా సుప్రీంకోర్టు బెయిల్ మంజూరీ చేసింది. బ్రిటీష్ కొలంబియా అత్యున్నత కోర్టులో ఫిబ్రవరి 11వ తేదీన మళ్లీ ఈ కేసుపై విచారణ జరగనున్నది. హత్య కేసులో ఆధారాలు సరిగా లేని కారణంగా.. నిందితులకు బెయిల్ మంజూరీ చేస్తున్నట్లు కోర్టు వెల్లడించింది. కరణ్ బ్రార్, అమన్‌దీప్ సింగ్, కమల్‌ప్రీత్ సింగ్, కరణ్‌ప్రీత్ సింగ్‌లపై ఫస్ట్ డిగ్రీ మర్డర్, కుట్ర కేసు నమోదు అయ్యింది. బ్రిటీష్ కొలంబియా రాష్ట్రంలోని సర్రేలో ఉన్న గురుద్వారా వద్ద నిజ్జార్‌ను 2023, జూన్ 18వ తేదీన కాల్చి చంపిన విషయం తెలిసిందే. కెనడా రాయల్ పోలీసులు.. 2024 మే నెలలో కరణ్‌ప్రీత్, కమల్‌ప్రీత్, కరన్ బ్రార్‌ను అరెస్టు చేశారు. వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ముగ్గురు నిందితులు ఇవాళ కోర్టు విచారణకు హాజరయ్యారు. ఒకరు నేరుగా కౌన్సిల్ ద్వారా కోర్టుకు హాజరయ్యారు. ఖలిస్తానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జార్ హత్య కేసులో ప్రత్యక్షంగా భారత హస్తం ఉన్నట్లు కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో కీలక ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఆ ఆరోపణలను భారత్ ఖండించింది. తీవ్రవాదానికి, ఇండియా వ్యతిరేక శక్తులకు కెనడా ఆశ్రయం కల్పిస్తున్నట్లు భారత్ కౌంటర్ ఆరోపణ చేసింది.

## పాస్‌పోర్టు సూచీలో దిగజారిన భారత్ ర్యాంకు 5 పాయింట్లు తగ్గి 85వ స్థానం



ప్రపంచ పాస్‌పోర్టు సూచికలో భారత్ ర్యాంకు దిగజారింది. ఐదు పాయింట్లు తగ్గి 85వ స్థానంలో నిలిచింది. సింగపూర్ వరుసగా రెండోసారి తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. హెన్లీ అండ్ పార్ట్‌నర్స్ సంస్థ విడుదల చేసిన హెన్లీ పాస్‌పోర్టు సూచీ 2025 ప్రకారం భారత్ 2024లో లభించిన 80వ స్థానం కన్నా ఐదు పాయింట్లు దిగజారి 85వ స్థానంలో నిలిచింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వరుసగా 103, 101 స్థానాల్లో, అమెరికా 9, చైనా 60, జపాన్ 2, కెనడా 7 స్థానాల్లో నిలిచాయి. 2006-2025 మధ్య డాటా పరిశీలిస్తే భారత్ 2021లో అతి తక్కువగా 91, 2021లో అత్యధికంగా 71వ ర్యాంక్ పొందింది. గత 10 ఏండ్లుగా పాస్‌పోర్టు సూచీలో ర్యాంకింగ్ స్థాయి దిగజారుతూ వస్తున్న మొదటి ఐదు దేశాలలో వెనిజులా, అమెరికా, వనౌతు, బ్రిటన్, కెనడా ఉన్నాయి.

## బయోటెక్నాలజీ పరిశోధనల్లో మైలురాయి



భారత ప్రధాని నరేంద్ర మోదీ 10వేల మంది భారతీయుల జన్యుక్రమ విశ్లేషణ(జీనోమ్ సీక్వెన్సింగ్) సమాచారాన్ని గురువారం విడుదల చేశారు. జీనోమ్ ఇండియా డేటాలోని ఈ సమాచారం విడుదల బయోటెక్నాలజీ పరిశోధనల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ 10వేల మంది భారతీయుల జన్యుక్రమ విశ్లేషణ(జీనోమ్ సీక్వెన్సింగ్) సమాచారాన్ని గురువారం విడుదల చేశారు. జీనోమ్ ఇండియా డేటాలోని ఈ సమాచారం విడుదల బయోటెక్నాలజీ పరిశోధనల్లో ఓ మైలురాయిని పేర్కొన్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ ఆధ్వర్యంలో జరిగిన జీనోమ్ కాన్‌క్లేవ్‌లో వర్చువల్‌గా పాల్గొన్న మోదీ ఈ సమాచారాన్ని విడుదల చేశారు. ఇండియన్ బయోలాజికల్ డేటా సెంటర్(ఐబీడీసీ) అధీనంలో ఉండే ఈ సమాచారాన్ని పరిశోధన సంస్థలు అనుమతితో వినియోగించుకోవచ్చు. అయితే, ఈ కార్యక్రమానికి వీడియో సందేశం పంపిన మోదీ.. ఐఐటీలు, కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సీఎసఐఆర్), బయోటెక్నాలజీ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్(బీఆర్ఐసీ) వంటి 20 ప్రఖ్యాత సంస్థల కృషి వల్ల ఈ సమాచార సేకరణ జరిగిందని తెలిపారు. జన్యుపరమైన వ్యాధులు, అంటువ్యాధుల చికిత్సకు అధునాతన వైద్య విధానాల రూపకల్పనకు, వివిధ వర్గాలకు చెందిన ప్రజల జీవన విధానాలు, అలవాట్ల అధ్యయనానికి ఈ జీనోమ్ సీక్వెన్సింగ్ డేటా ఉపయోగపడుతుందని మోదీ పేర్కొన్నారు.

## ఫిబ్రవరి 24, 25న దేశవ్యాప్త సమ్మె బ్యాంకు ఉద్యోగుల హెచ్చరిక

కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించకుంటే ఫిబ్రవరి 24, 25న దేశవ్యాప్తంగా బంద్ నిర్వహిస్తామని అఖిల భారత బ్యాంకు అధికారుల సంఘం (ఏఐబీఓసీ) హెచ్చరించింది. బ్యాంకు ఉద్యోగులకు అయిదు రోజుల పని దినాలు, పీఎల్ఐ(ప్రతిభ ఆధారిత ప్రోత్సాహకాలు), పనితీరు సమీక్షపై ఆర్థిక సేవల విభాగం జారీ చేసిన తాజా మార్గ దర్శకాలను ఉపసంహరించుకోవాలని సంఘం డిమాండ్ చేసింది.



## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**జగిత్యాల జనవరి 10 (ప్రజా తీర్పు ప్రతినిధి )**

జిల్లా కేంద్రంలో మంజూరైన వైద్య కళాశాల భవన నిర్మాణాము పనులు నిధులు లేకనిలిచిపోయాయని కనుక నిధులు మంజూరు చేసి వైద్య కళాశాల భవన నిర్మాణ పనులు కొనసాగేలా చూడాలని దానితో పాటుగా ముఖ్యముగా వైద్య కళాశాలలో రెగ్యులర్ ప్రిన్సిపల్ పోస్ట్ ఖాళీగా ఉండడంతో పాటుగా జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ పోస్ట్ కూడా ఖాళీగా వున్నదని, అందువల్ల నిర్వహణ కష్టముగా ఉన్నదని ,వైద్య కళాశాల కు అనుబంధ 200 పడకల ఆసుపత్రి మంజూరీ కాలేదని దీనివలన వైద్య కళాశాలకుగుర్తింపుకు ఇబ్బంధిగా ఉందని కనుక వైద్య కళాశాల భవనము తో పాటు అనుబంధ అసుపత్రి వెంటనే మంజూరీ చేయగలరని, ఖాళీగా వున్న, ప్రిన్సిపల్, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ పోస్ట్ లు కూడ వెంటనే భర్తీ చేయగరని వినతి పత్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అందజేయగా మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.



## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**కొప్పరపు రాజిరెడ్డి ప్రజా తీర్పు ప్రతినిధి బెజ్జంకి**

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ అన్నారు. గురువారం మండలంలోని పెరకబండ గ్రామంలో ఐదు లక్షల ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులను మండల అధ్యక్షులు ముక్కిసా రత్నాకర్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నాయకత్వంలో గ్రామాల్లోమౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎఎంసి వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కర్రావుల సందీప్, మానకొండూరు యువజన ప్రధాన కార్యదర్శి శానగొండ శరత్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి జహంగీర్, గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతి, వాడ్లూర్ పర్శరాములు, కోరుకొప్పుల సంపత్, కర్రవుల రాజమల్లయ్య, లచ్చయ్య,సంజీవ్, కొంపెల్లి మల్లేశం, బుష సంపత్, గాలిపెల్లి శ్రీనివాస్, కర్రవుల మాధవి, కర్రవుల రమ్య, కర్రావుల రమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సాగునీటికి శాశ్వత పరిష్కారం కోసం రైతుల నిరసన

**ఎండపల్లి, జనవరి 09 ( ప్రజా తీర్పు ప్రతినిధి)**

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ ఎండపల్లి మండలంలోని ముంజంపల్లి, మారేడ్ పల్లి, ఉండేడ గ్రామాల్లో సాగునీటికి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ మూడు గ్రామాల రైతులు గురువారం వేంనూర్, ఉండెడ క్రాస్ రోడ్డు వద్ద బైటాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్టు వేంనూర్ పంపు హౌస్ నుండి లిఫ్ట్ ఏర్పాటు చేసి, తద్వారా కెనాల్ నుండి పంట పొలాలకు నీళ్లు అందించేలా శాశ్వత చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ధర్మపురి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు యాదవ్, బీసీ సంక్షేమ సంఘం ఎండపల్లి మండల అధ్యక్షులు మందపల్లి శ్రీనివాస్, ముంజంపల్లి గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ బత్తుల సురేష్, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు గంధం నారాయణ, రైతులు గుండ్ర రాజేందర్, కోట నరేష్, కోట మల్లేశం, పందిళ్ళ రాజిరెడ్డి, లక్కాకుల మనోహర్, ఎర్రం రాజయ్య, బొమ్మగాని కనకయ్య, మల్యాల బాపు, పందిరి లచ్చయ్య, అజయ్, గంట తిరుపతితదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులు ప్రజాహిత కార్యక్రమాలు బాధ్యతగా నిర్వహించాలి.

### డబ్ల్యూజేఐ, రెడ్ క్రాస్, మెడ్ కవర్ ఆసుపత్రి సౌజన్యంతో మెగా వైద్య శిబిరం

### ఈసీజీ, 2డిఎకో తో సహా పలు వైద్య పరీక్షలు

### పరీక్షల అనంతరం ఉచిత మందుల పంపిణీ



**భీమదేవరపల్లి, జనవరి, 9**

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తున్న పాత్రికేయులు కేవలం ఆ పాత్రకే పరిమితం కాకుండా ప్రజా అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ అన్నారు. డబ్ల్యూజేఐ భీమదేవరపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ముస్తఫా పూర్ గ్రామంలో రెడ్ క్రాస్ సొసైటీ,మెడ్ కవర్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూఈ వైద్య శిబిరంలో 200 మందికి పైగా ప్రజలు ఉచిత వైద్య సదుపాయాన్ని, మందులను పొందడం ముదావహం అన్నారు. జర్నలిస్టులు గ్రామీణ ప్రజలతో మమేకం కావడానికి, ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడ తాయని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సైబర్ నేరాలు, వ్యవసాయ రంగంలో మెలకువలపై గ్రామీణుల్లో చైతన్యం కలిగించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చేందుకు జర్నలిస్టులు ముందుకు రావలసిన అవసరం ఉందన్నారు.

**వైద్య శిబిరానికి విశేష స్పందన...**

వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా భీమదేవరపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ, మెడికవర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని ముస్తఫాపూర్ గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఈ శిబిరానికి హాజరైన రోగులకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డబ్ల్యూజెఐ గ్రేటర్ వరంగల్ కన్వీనర్ పులి శరత్ కుమార్, అడ్ హక్ కమిటీ సభ్యులు నారా సుబ్రహ్మణ్యేశ్వర రావు, యాంసాని శ్రీనివాస్, కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానం చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఎస్సై సాయి బాబు, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్, మాజీ సర్పంచ్ లు గడ్డం రఘుపతి రెడ్డి, కడారి యోహెూన్, కొండ్ర రజనాచారి, తదితరులు పాల్గొన్నారు.వైద్య శిబిరానికి తన వంతుగా భోజన సదుపాయం కల్పించిన శ్రీపతి సంపత్ , మాడు గుల సంపత్ లకు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భీమదేవర పల్లి మండల డబ్ల్యుజేఐ అధ్యక్షుడు కొండ్రజ్ ప్రవీణ్ కుమార్ ఇలాంటి అనేక సామాజిక కార్యక్రమాలు ఇక ముందు కూడా మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వర్తిస్తామని తెలిపారు. సామాజిక కార్యక్రమాల నిర్వహణలో తమ సంఘం చురుకుగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు అరకాల అజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఉప్పుల సంపత్ కుమార్, ఉపాధ్యక్షులు గౌడ చంద్రబాబు సట్ల వెంకటేష్, గొర్రె కుమారస్వామి, బొల్లంపల్లి శ్రీను మాడుగుల సంపత్, బొల్లంపల్లి చరణ్ రాజ్, రో%శీ%టాల అజయ్ కుమార్ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ధర్మపురి నియోజకవర్గానికి మేడారం రిజర్వాయర్ రంగధాముని పల్లే చెరువు అనేది ఎంతో ముఖ్యమైంది

**జగిత్యాల జనవరి 10 (ప్రజా తీర్పు ప్రతినిధి) జిల్లాలోని**

గొల్లపెల్లి మండలం రంగధాముని పల్లే చెరువును గురువారం రోజున ఇరిగేషన్ అధికారులు మండల నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలో తలపున గోదావరి నది ఉండి,ధర్మారం మండలంలో మేడారం రిజర్వాయర్ ఉండి కూడా గత ప్రభుత్వంలో ఉన్న పాలకులు ఇక్కడి ప్రాంత రైతాంగానికి సాగు నీటినీ అందించలేకపోయారని,రంగాధముని పల్లే చెరువు పై ఆధారపడి వెల్గటూర్,గొల్లపల్లి,పెగడపెల్లి మండలం లోని సుమారు 20 గ్రామాలకు చెందిన 700 ఎకరాలకు పైగా అయకట్టును రైతులు సాగు చేసుకోవడం జరుగుతుంది,ధర్మపురి నియోజకవర్గానికి మేడారం రిజర్వాయర్ రంగధాముని పల్లె చెరువు అనేది గుండె కాయ వంటిదని,కానీ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో కొప్పుల ఈశ్వర్ విప్ గా,మంత్రిగా వ్యవహరించి ఇక్కడి ప్రాంత నీటిని సిరిసిల్ల సిద్దిపేటకు తీసుకెళ్ళే విధంగా ఆలోచనలు చేశారని ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి రంగాధాముని పల్లె వద్ద ఒక రిజర్వాయర్ ఏర్పాటు చేసి రైతులకు సాగు నీరు అందించాలన్న ఆలోచన ఎన్నడూచెయ్యలేదని,కాళేశ్వరం లింక్ 2 పేరుతో పెద రైతుల భూములను లాక్కొన్నారు తప్ప రైతులకు నీరు ఇవ్వలేదని,ఏ ప్రాజెక్టు కు వ్యయం ఎక్కువ అవుతుందో, కమిషన్లు ఎక్కడ వస్తాయో అక్కడే గత పాలకులు శ్రద్ధ పెట్టారని,ఏది ఏమైనా ఇక్కడి ప్రాంత రైతాంగానికి సాగు నీరు అందించే విషయంలో అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో వంట పాత్రల పంపిణీ చేసినప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల జనవరి 10 (ప్రజా తీర్పు ప్రతినిధి )**

జిల్లాలోని స్థానిక ధర్మపురి పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల లో గురువారం రోజున మధ్యాహ్న భోజన పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన వంట పాత్రల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. ప్రభుత్వం ద్వారా వచ్చిన వంట పాత్రల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండే కార్మికుల వేతనాలపెంపు, విద్యార్థులకు పెట్టే గుడ్డు ధరలు పెంచడం వంటి తదితర సమస్యలను నా దృష్టికి తీసుకురావడం జరిగిందని,కచ్చితంగా ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని,అదే విధంగా వంటకు సిలిండర్లు లేక కొంత ఇబ్బంది కలుగుతుందని చెప్పడం జరిగిందని ఎక్కడైతే సిలిండర్ల అవసరం ఉందో ఎంఈఓ.



ను.నివేదిక ఇవ్వాలని సూచించి ,జిల్లా కలెక్టర్ తో మాట్లాడి అట్టి సమస్యనుపరిష్కరిస్తామని,విద్యార్థుల భోజనం విషయంలో నాణ్యత పాటించే విధంగా స్కూల్ ప్రిన్సిపల్స్ బాధ్యత తీసుకోవాలని,రాష్ట్ర ప్రభుత్వం విద్య వ్యవస్థకు పెద్ద పీట వేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెగా పశువైద్య శిభిరం

**జగిత్యాల జనవరి 10 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

జిల్లాలోనిపెగడపల్లి మండలం బతికేపల్లె గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ, కరీంనగర్ పశు వైద్య పశు సంవర్ధక శాఖ సంయుక్తంగా ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాట్లు చేశారు అందులో భాగంగా184 పశువులకు చూడి (గర్భనిర్ధారణ) పరీక్షలు,కట్టు నిల్వకపోవడం సమస్య లకు,గర్భకోశ సంబంధిత వ్యాధులకు చికిత్స ,కట్టుకు రాని పెయ్య లకు పరీక్షలు,వివిధ రకాల వ్యాధులకు చికిత్స, దూడలకు నట్టల నివారణ మందులు ఇవ్వడం తో పాటు రైతులకు సబ్సిడీ ధరలో పశుగ్రాస విత్తనాల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య %డ% పశుసంవర్ధక అధికారి డాక్టర్ మనోహర్ మాట్లాడుతు పాడి పశువులు ప్రతి సంవత్సరం ఒక ఈత ఈనితే పాడిపెంపకం లాభదాయకమని, పచ్చి నేతలు, సమీకృత దాణా వాడితే పాల దిగుబడి పెరుగుతుందని, ఆరోగ్యం గా ఉండి సరైన సమయానికి చూలు కడుతుంది అని తెలియజేసారు కరీంనగర్ పశుగణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ %వ్రా% రెడ్డి మాట్లాడుతూ ఆడ దూడలు పుట్టే విధంగా సెక్సడ్ సెమెన్ 250 రూపాయలకు అందుబాటులో వుంది అని, దానినివినియోగించుకోవాలని ఖనిజ లవణ మిశ్రమం ఆవశ్యకత గురించి తెలియజేసారు అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నరేష్ పాడి రైతులకు పశు పోషణ, పశుగ్రాశ పెంపకం ఉపయోగాలు ,అధిక పాల దిగుబడి రావడానికి అనుసరించాల్సిన యజమాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. అలాగే అధిక పాల దిగుబడి పొందుతున్న పాడి రైతు లను గుర్తించి సన్మానం చేసి,ప్రోత్సాహకం గా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల వెటర్నరీ డాక్టర్ లింగాల హేమలత ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి వివిధ మండలాల వెటర్నరీ డాక్టర్ లు డాక్టర్ కిరణ్ రెడ్డి, డాక్టర్ కమలాకర్,డాక్టర్ రాజేందర్ రెడ్డి, డాక్టర్ అచ్చే శ్రీనివాస్, డాక్టర్ రాజ్ కుమార్,డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ రాకేష్ సహాయక సిబ్బంది వెటర్నరీ అసిస్టెంట్ లుమతీన్ ,సంతోష్,గోపాలమిత్ర సూపర్వైజర్ షాదుల్లా,గోపాల మిత్రలు జానీ పాషా ,నర్సయ్య, శంకరయ్య, అంజయ్య, శ్రీకాంత్, తిరుపతి పెద్ద ఎత్తున పాడి రైతులు పాల్గొన్నారు.



# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు.

## ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ జనవర్ 09)**



ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇసుక అక్రమ రవాణ నియంత్రణ, ధరణి దరఖాస్తుల పరిష్కారం, తదితర రెవిన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను నిరోధించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనుమతులు లేకుండా అక్రమ రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేయాలనీ సూచించారు. మండలాల వారీగా నది, వాగులు వంటి ఇసుక అందుబాటులో ఉన్న ప్రాంతాలను గుర్తించాలని, రహదారులు, భవనాలు, సిసి రోడ్లు, డ్రైనేజి నిర్మాణాలు వంటి వాటికి ప్రభుత్వ రికార్డులను పరిశీలించి ఇసుక అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణాలు, వాణిజ్య తదితర వాటికి రుసుము చెల్లించిన వారికే ఇసుక రవాణా కు అనుమతులు ఇవ్వాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణ జరుగకుండా గుర్తించిన ప్రాంతాలలో సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు ప్రధాన రహదారులపై తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. మండల స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఓ, తహసీల్దార్ లు సమన్వయంతో అక్రమంగా ఇసుక రవాణా చేసే వాహనాలను గుర్తించి సీజ్ చేయాలనీ, భారీ జరిమానాలు విధించడంతో పాటు సంబంధిత వ్యక్తులపై పిడి యాక్ట్ నమోదు చేయాలనీ ఆదేశించారు. రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖల అధికారులు ఇసుక అక్రమ రవాణాను నియంత్రించాలని సూచించారు. అలాగే ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మొత్తమ్ 1665 దరఖాస్తు లు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలలో ఉన్న దరఖాస్తులను మండలాల వారీగా చర్చించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ, దేవాదాయ, అటవీ, వక్స్ తదితర భూములను సర్వే నెంబర్ల వారీగా రికార్డులను సిద్ధం చేయాలనీ ఆదేశించారు. కోర్టు కేసులకు సంబందించిన రిపోర్టులను అందజేయాలన్నారు. అలాగే మండలాల వారిగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ప్రజావాణి,




సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ ఆర్డీఓ లు రత్నాకళ్యాణి, కోమల్ రెడ్డి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ సుదర్శన్, ఈడిఎం నదీమ్, తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.



## శబరిమలై తరలి వెళ్ళిన అయ్యప్ప దీక్ష స్వాములు

**జగిత్యాల జనవరి 10 ప్రజా తీర్పు ప్రతినిధి**

గొల్లపల్లి మండలం చిల్వా కోడూర్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలోశ్రీ అయ్యప్ప స్వామి దీక్ష 41 రోజుల ఎంతో భక్తిశ్రద్ధలతో నియమ నిష్ఠలతో ఆచరించి తదనంతరం గురు స్వాములు గంధ వేణు, గంధం పరంధాములు, అల్లాడి వెంకన్న ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకుని పూజలు చేసి, పేటతుల్లి ఆడి ఇరుముడి తలపై ఎత్తుకొని గురువారం శబరిమలై యాత్రకు బయలుదేరిన స్వాములు బొమ్మెన కుమార్ నరేందర్, ముక్తామని ఈ కార్యక్రమంలో గురుస్వాములు తొట్ల లక్ష్మీరాజం, తాంద్రశంకర్ గౌడ్. గర్వందుల గంగన్న,పరిమి మహేందర్, తాంద్రమణికంఠ గౌడు .తాంద్రనిహారిక . వేణు. సాయి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులకు అవగాహన

**ఎండపల్లి, జనవరి 09 ( ప్రజా తీర్పు ప్రతినిధి)**

ధర్మపురి నియోజకవర్గం ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని పైడిపల్లి గ్రామంలో గురువారం ఏరువాకా కేంద్రం (డిఎఎటీసి ) కరీంనగర్ శాస్త్రవెత్తలు ఆయిల్ ఫామ్ పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించారు, ఈ సందర్భంగా ఆయిల్ కామ్ పంటల సాగు గురించి రైతులను వివరాలు అడిగి తెలుసుకుని, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి వెల్గటూర్ (వెల్గటూర్, ఎండపల్లి) మండలాల వ్యవసాయ అధికారులు సాయి కిరణ్, కోమల్ల మహేష్ లతోపాటు శాస్త్రవేత్తలు రాజేంద్ర ప్రసాద్, మదన్ మోహన్, వెంకట రమణ , వ్యవసాయ విస్తరణాధికారులు బలిజపల్లి సందీప్, మౌనిక, ఫిర్దోస్, లావణ్య, స్రవంతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## బిజె పి పట్టణ అధ్యక్షునిగా ఆమిరిశెట్టి రాజు కుమార్

**ప్రజా తీర్పు న్యూస్ మంచిర్యాల జిల్లా :జనవరి,09, దండే భూమన్న**

మంచిర్యాల పట్టణ కేంద్రానికి చెందిన ఆమిరిశెట్టి రాజు కుమార్ ని భారతీయ జనతా పార్టీ మంచిర్యాల పట్టణ అధ్యక్షునిగా జిల్లా ఎన్నికల అధికారి బద్దం లింగారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజు కుమార్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షులు వీరబెల్లి రఘునాథ్ కి ధన్యవాదాలు. భారతీయ జనతా పార్టీలో కార్యకర్త స్థాయి నుండి యువమోర్చాలో వివిధ హెూదాల్లో పనిచేస్తూ మంచిర్యాల యువమోర్చా పట్టణ అధ్యక్షునిగా,మరియు జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శిగా, తదనంతరం రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యునిగా పనిచేసిన నన్ను నా యొక్క సేవలను పార్టీ గుర్తించి నాకు ఈ అవకాశాన్ని కల్పించటం పట్ల పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీ తగిన గుర్తింపు ఇస్తుంది అనేదానికి నిదర్శనమే ఈరోజు నా యొక్క ఎన్నిక అని అన్నారు. నాకు ఇచ్చినటువంటి ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేస్తూ మంచిర్యాల పట్టణంలో పార్టీని బలోపేతం చేయడంలో నా వంతు కృషి చేస్తానని అన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయకపోతే వాటి మీద కూడా పోరాటం చేస్తామని తెలియజేశారు. బి జె పి పార్టీని పట్టణంలో ప్రతి గడపకు చేరేలా కృషి చేస్తానని తెలిపారు. రాబోయే ఎన్నికలలో మంచిర్యాల పట్టణంలో బి జె పి విజయం సాధించేలా మా నాయకుల మార్గదర్శకత్వంలో కృషి చేస్తానని అన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రచార కార్యదర్శి యాత్ర

**( ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట/ఇల్లంతకుంట) .**



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన. కాంగ్రెస్ పార్టీ.తెలంగాణ ప్రజా ప్రభుత్వం, ప్రత్యేక రాష్ట్ర సాధన. ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఉద్యమకారులను గుర్తించి ఆరు గ్యారంటీల్లో తెలంగాణ ఉద్యమకారుల అంశం చేర్చి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది అని %.ఖ.ఫీ%. నాయకులు అన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రజా ప్రభుత్వానికి శక్తిని అందించాలని T.U.F .ప్రచార కార్యదర్శి కుడిది శ్రీనివాస్ పటేల్ (41)రోజుల అయ్యప్ప దీక్షలో భాగంగా ( 41) దేవాలయాల దర్శనం సైకిల్ యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఈ యొక్క సైకిల్ యాత్ర. గురువారం రోజు ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయానికి చేరుకుంది. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు ఊకంటి మల్లాచారి, ఇల్లందకుంట మండల అధ్యక్షులు రాజబాబు పాల్గొని శ్రీనివాస్ ను పూల మాలతో సత్కరించి శాలువాలతో సన్మానం చేసిన అనంతరం. ఈ సైకిల్ యాత్ర విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఉద్యమకారుల హామీలు ప్రభుత్వం నెరవేర్చందుకు సానుకూలంగా ఉందని త్వరగా నిర్ణయం తీసుకోవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో:- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు ఉకంటి మల్లాచారి, ఇల్లందకుంట మండల పార్టీ అధ్యక్షులు రాజబాబు, రాజీరు నాయకులు కారింగుల రాజేందర్, గైకోటి రాజు, కుమార స్వామి, బుడిగె శ్రీకాంత్, బిజిగిరి శ్రీకాంత్, అరుణ్ రెడ్డి, వెంకటేష్, రాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సి.పి.ఎం. రాష్ట్ర 4వ మహాసభల కరపత్రం ఆవిష్కరణ.

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట/హుజురాబాద్).**

హుజరాబాద్ పట్టణ కేంద్రంలో సిపిఎం పార్టీ రాష్ట్ర 4వ మహాసభల కరపత్రాన్ని గురువారం. ఆవిష్కరించారు ఈ సందర్భంగా హుజరాబాద్ మండల కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ, జనవరి 25. నుండి 28.వ తేదీ వరకు, సంగారెడ్డి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలను నిర్వహించడం జరుగుతుందని, ఇప్పటికే సంస్థగతంగా, గత మూడు నెలలుగా శాఖ మహాసభల నుండి మండల ,జిల్లా మహాసభలు పూర్తిచేసుకుని సంస్థగతంగా బలోపేతం చేసేందుకు ఈ మహాసభలు తోడ్పడతాయని, అదేవిధంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు సిపిఎం పార్టీ నిరంతరం ప్రజా పోరాటాల నిర్వహిస్తుందని, రాష్ట్రంలో కార్మిక వర్గాల ల తోపాటు రైతాంగం ,వ్యవసాయ కూలీ లు .అట్టడుగు పేద ప్రజల వైపున నిలబడి నికార్సుగా ప్రజా పోరాటాలు నిర్వహించే ఎర్ర జెండా పార్టీ సిపిఎం పార్టీ అని, అనేక మార్లుపోరాటాలు చేసి ప్రజల పక్షాన నిలబడి తమ హక్కులు సాధించిన పార్టీ. అని, రానున్న రోజులలో ప్రజల్లోనే ఉంటూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు ప్రజలతో మమేకమై ఐక్య పోరాటాలు నిర్వహించేందుకు, ఎన్నికల హామీలను అమలు చేసేంతవరకు బలమైన ప్రజా ఉద్యమాలను చేపట్టేందుకు ఈ రాష్ట్ర మహాసభలు తోడ్పడుతాయని, అన్నారు. పాలక పార్టీలు ఓట్లు సీట్లే లక్ష్యంగా ఎన్నికల ముందు అనేక హామీలను ఇచ్చి గెలిచిన తర్వాత ప్రజలను విస్మరిస్తున్నాయని ఆరోపించారు. ఒకపక్క రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు అమలుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, సంవత్సర కాలం పూర్తి అయిన, ఒకటి రెండు పథకాలు మినహా, మిగతా గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమవుతుందని. ఇచ్చిన హామీల కట్టుబడి నెరవేర్చాలని. లేనట్లయితే ప్రజా ఉద్యమాలు ఎదుర్కోక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో, సిపిఎం మండల కమిటీ సభ్యులు కదిరి రమేష్, కొంకట చంద్రయ్య, సభ్యులు, మాట్ల చిరంజీవి, మోర మహేష్, వయసు చేరాలు,రాసపల్లి శంకర్,,శంకర్.ల తోపాటు పాల్గొన్నారు.





## గౌతమ్ నగర్ డివిజన్ అభివృద్ధి నా లక్ష్యం

## కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

**మల్కాజిగిరి ప్రజా తీర్పు ప్రతినిది వినోద్ :-**

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని బస్తీలు, కాలనీలను ఓ ప్రణాళికబద్ధంగా డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఐఎన్ నగర్ కాలనీలో రూ. 22 లక్షల వ్యయంతో జరుగుతున్న ఆర్ సీసీ పైప్ లైన్ పనులను కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లో తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ ఈ దివ్య జ్యోతి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, నాయకులు బైరు అనిల్ కుమార్, నర్సింగరావు, నగేష్ గౌడ్, స్థానిక కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



కొత్తపల్లి వినిమయదారుల సహకార సంఘం లిమిటెడ్( సీసీ స్టోర్ ) చైర్మన్ గా పొన్నం శ్రీనివాస్ నియామకం.... కొత్తపల్లి వినిమయ దారుల సహకార సంఘం పాలకవర్గం గడువు ముగియడంతో ప్రభుత్వం నూతనంగా చైర్మన్ 8 మంది డైరెక్టర్లతో పాలకవర్గం కమిటీని నియమించడం జరిగింది. ఈరోజు వినిమయ దారుల సహకార సంఘం భవనంలో చైర్మన్ గా పొన్నం శ్రీనివాస్, డైరెక్టర్లుగా యస్వాద రాజ్ కుమార్, దుబ్బాసి కుమార్, బూస వీరేశం, దూస రాజమౌళి, కెంచ కవిత, MD ఖదీర్ పాషా, పెద్ది తిరుమల్, వాడె వెంకట్ రెడ్డి లు చార్జ్ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ చిలుక హనుమంత రెడ్డి ఎర్రం కనుక రెడ్డి జేరిపోతుల వాసు మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు వాసాల రమేష్ వేముల శేఖర్ స్వర్గం నర్సయ్య డాక్టర్ స్వర్గం శంకరయ్య గున్నాల రమేష్ శెట్టిపల్లి ప్రభాకర్ మహమ్మద్ ముజాహిద్ చింతల శ్రీనివాస్ రెడ్డి భోగ రాజేశం తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**ఎండపల్లి/ వెల్గటూర్, జనవరి 09( ప్రజా తీర్పు ప్రతినిధి )**



ధర్మపురి నియోజకవర్గ ఉమ్మడి వెల్గటూర్ మండల కేంద్రంలోనీ వి ఎస్ ఆర్ గార్డెన్స్ లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని మండలంలోని లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా సుమారుగా 23 లక్షల 47 వేల 5 వందల రూపాయల 69 సిఎంఆర్ఎఫ్ , 49 లక్షల రూపాయల కళ్యాణ లక్ష్మీ షాదిముబారక్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూగత ప్రభుత్వ పాలకులు రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి, అప్పుల రాష్ట్రంగా ప్రస్తుత ప్రభుత్వానికి అప్పగించారని, అయినా గాని సీఎం రేవంత్ రెడ్డి తన పరిపాలన దక్షతతో అప్పులను తీరుస్తూ, రాష్ట్ర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంక్షేమ పథకాలను ఒకదాని తర్వాత ఒకటి అమలు చేయడం జరుగుతుందని, రైతులకు ఇప్పటికే 2 లక్షల రూపాయల రుణ మాఫీ చేయడం జరిగిందని, ఇంకా సాంకేతిక కారణాలవల్ల ఎవరికైనా రుణమాఫీ కానీ వారు ఉంటే వారికి రుణాలను మాఫీ త్వరలోనే చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులను గ్రామ సభ నిర్వహించి ఎంపిక చేయాలని, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలోగ్గకుండా అధికారులు పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ నాయకులు జోక్యం చేసుకుంటే, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శేఖర్, ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గోల్ల తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, వెల్గటూర్ ఫ్యాక్స్ చైర్మన్ గోలి రత్నాకర్, ఏఎంసీ డైరెక్టర్ లు పోలోజు శ్రీనివాస్ విశ్వకర్మ, ధ్యావ మహిపాల్ రెడ్డి, నాయకులు బందెల ఉదయ్, గంధ్ర శ్రీకాంత్ రావు, కొంగల జగదీశ్వర్ రెడ్డి,మెరుగు నరేష్, మన్నె జితేందర్, గోపు పోచయ్య, మెరుగు మురళి లతోపాటు అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట):**

విద్యారణ్య ఆవాస. విద్యాలయం (కేశవాపురం)జమ్మికుంట లో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలోసంక్రాంతి సంబరాలు గురువారం రోజున ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా విద్యార్థి నిలు వెసిన ముగ్గులు ఎంతో ఆకర్షనీయంగా నిలిచాయి వనిత క్లబ్ సభ్యులు వాటిని పరిశీలించి. (ప్రధమ) (ద్వితీయ). ( తృతీయ). (చతుర్ధ) ( కన్సిలేషన్.) బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు. స్వామి శెట్టి అఖిలాండం. కార్యదర్శి నూక సంధ్యారాణి. ట్రెజరర్ దోమ కుంట్లజ్యోతి. మరియు. మాజీ అధ్యక్షురాలు. మద్ది లావణ్య. వాసవి వనిత క్లబ్ కార్యవర్గ సభ్యులు. మాతృమండలి సభ్యులు. ముక్క జయంతి. చిదురాల జ్యోతి. గుడిపాటి పద్మ. పాఠశాల ప్రధాన ఆచార్యులు. వీరితో పాటుఆచార్యుల బృందం తదితరులు పాల్గొన్నారు.



## ఇంట్లో నుంచి పారిపోయిన బాలున్ని పట్టుకున్న భైంసా పోలీస్ సిబ్బంది.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ జనవరి 09)**

ఇంట్లో నుంచి పారిపోయిన బాలున్ని భైంసా పోలీసులు పట్టుకుని అతని కుటుంబానికి అప్పజెప్పిన విషయం భైంసాలో చోటుచేసుకుంది. భైంసా పట్టణం బుధవారం రాత్రి సమయంలో బస్ స్టాండు లో తిరుగుతున్న 13 ఏళ్ల బాలుడు ( అజయ్ )ని గమనించిన రాత్రీ పెట్రొలింగ్ చేస్తున్న పోలీస్ సిబ్బంది. పట్టుకొని అతని గురించి అరా తీయగా అతను మాటేగాం గ్రామానికీ చెందిన బాలునిగా గుర్తించారు. తను ఇంట్లొ నుంచి పారిపోతున్నను అని పోలీసులతో తెలియజేయడంతో వెంటనే అతనిని తన కుంటుంబానికి తెలియజేసారు. అనంతరం ఆ బాలున్ని మాటేగాం లోని తన తల్లి తండ్రులకు అప్పగించారు. బాలుడి ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రియాంక గాంధీకి క్షమాపణ చెప్పాలి

**కొప్పరపు రాజిరెడ్డి ప్రజాతీర్పు ప్రతినిధి బెజ్జంకి**



ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి ప్రియాంక గాంధీ పై బిజెపి మాజీ ఎంపీ రమేష్ భూదాని అనుచిత వాఖ్యలు చేయడం తగదని యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రావుల సందీప్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రకటన లొ తెలియజేస్తూ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబాన్ని చెందిన ప్రియాంక గాంధీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళను గౌరవించే దేశ సంస్కృతిలో పుట్టిన బిజెపి పార్టీ కి చెందిన రమేష్ బుధారి మహిళా ఎంపీపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## కొత్తకొండ దేవస్థానం చైర్మన్ గా చంద్రశేఖర్

### నెల ముందే ప్రజా తీర్పు వార్తా కథనం

**భీమదేవరపల్లి, జనవరి 9( ప్రజా తీర్పు విలేఖరి )**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ లోని శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం చైర్మన్గా కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా 14 మంది ధర్మకర్తలు గురువారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు నెలరోజుల ముందే చంద్రశేఖర్ గుప్తా వీరభద్ర స్వామి దేవాలయం చైర్మన్గా అవుతారని మొదటిసారిగా ప్రజా తీర్పు పత్రికలో కథనం వెలువడిన విషయం తెలిసిందే. దేవస్థానం కళ్యాణ మండపంలో ఈవో కిషన్ రావు చైర్మన్గా చంద్రశేఖర్ తో పాటు ధర్మకర్తలుగా కొంగుండ సమ్మయ్య, మంజుల, ఘనబోయిన కొమురయ్య, బత్తిని శ్రీనివాస్, రాజు నాయక్, తిరుపతి, విక్రమ్, కిషన్ నాయక్, ఉమాపతి, కోటేశ్వర్, దేవేందర్ రెడ్డి, నాగరాజు, లచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్మన్ చంద్రశేఖర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు జాతర హాజరయ్యే భక్తులకు సౌకర్యాలు కల్పిస్తానని దేవస్థానం అభివృద్ధికి తెలిపారు.





## బిజెపి దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక పార్టీ

### రాష్ట్ర అధికార ప్రతినిధి సారంగుల అమర్నాథ్

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,,**

భారతీయ జనతా పార్టీ దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక పార్టీ అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సారంగుల అమర్నాథ్ అన్నారు.గురువారం జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డితో కలిసి పార్టీ కార్యాలయంలో జిల్లాలోని 21 మండలాలకు నూతన అధ్యక్షులను ప్రకటించారు.అనంతరం అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రాథమిక సభ్యుడి నుండి ఆల్ ఇండియా ప్రెసిడెంట్ వరకు ఎన్నికల ద్వారానే వారిని ఎన్నుకోవడం బిజెపి సాంప్రదాయమన్నారు. మిగతా మండలాలకు అధ్యక్షులను రెండవ దశలో ప్రకటిస్తామన్నారు.ఫార్ములా–ఈ రేస్ కేసులో కేటీఆర్ నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. ఫార్ములా–ఈ రేస్ కేసులో కేటీఆర్ నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని సమావేశంలో అమర్నాథ్ విమర్శించారు.కేటీఆర్ పై ఈడి కేసు నమోదు చేశాక భయపడుతున్నాడని అన్నారు.తప్పు చేయకపోతే భయమెందుకని ప్రశ్నించారు.పదేళ్లు పాలించిన కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు.

**రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్**

సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అవినీతి తప్ప అభివృద్ధి లేదని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఏ కేసులో కూడా ఎవరిని అరెస్టు చేయకుండా సీఎం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అవినీతి చేసిన వారిని జైలుకు పంపాలని డిమాండ్ చేశారు.ఇచ్చిన హామీలు అమలు చేయడంలో సీఎం పూర్తిగా విఫలమయ్యారని ఎద్దేవా చేశారు.రైతులకు రుణమాఫీ చేయకుండా భరోసా ఇవ్వకుండా రైతులను మోసం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.సన్న వడ్లు కొనుగోలులో ప్రభుత్వం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేదని దీనికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం అన్నారు.ప్రతి రైతుకు న్యాయం జరిగే వరకు బిజెపి వారికి అండగా ఉంటుందని అమర్నాథ్ అన్నారు.సమావేశంలో బిజెపి నాయకులు విద్యాసాగర్,విభీషణ రెడ్డి,గోనె మార్కం డేయులు, కుడిక్యాల రాములు, ప్రసాద్,సునీల్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పిఆర్టియుతోనే సాధ్యం

### జిల్లా ప్రధాన కార్యదర్శి బివి రమణారావు

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ జనవరి 09)**

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పిఆర్టియు (టిఎస్) సంఘంతోనే సాధ్యమని జిల్లా ప్రధాన కార్యదర్శి బివి రమణారావు అన్నారు. గురువారం ముధోల్ మండలంలోని మచ్కల్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన ఎన్. వసంతరావు సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ 317 జీవోలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు ఇటీవల ప్రభుత్వం అనుమతి ఇచ్చిన మ్యూచువల్, స్పౌజ్, అనారోగ్య ఉపాధ్యాయ బదిలీలుకు సంబంధించిన ఉత్తర్వులు త్వరలో ఇప్పించడానికి రాష్ట్ర సంఘం కృషి చేస్తుందన్నారు . త్వరలోనే నూతన పిఆర్సి- 2023 అమలు కోసం కృషి చేస్తున్నామన్నారు. హెల్త్ కార్డు లేకుండా ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురవుతున్నారని త్వరలోనే అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం ఉచితంగా అందేలా ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేశామన్నారు. గురుకులాల, మోడల్ పాఠశాలలో సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. సంవత్సరం నుండి ఉపాధ్యాయులకు రావలసిన అన్ని రకాల పెండింగ్ బిల్స్ ను త్వరలో మంజూరు చేయడానికి ఆర్థిక శాఖ కార్యదర్శికి ప్రాతినిధ్యం చేశామన్నారు. ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన వసంతరావుకి ఉపాధ్యాయుల తరఫున సన్మానించి ఉత్తర్వులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రమణారెడ్డి, తానూర్ మండల విద్యాధికారి బి. నరేందర్, కాంప్లెక్స్ ప్రాథమిక ఉపాధ్యాయులు నరసింహ చారి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు. ఏ మల్లారెడ్డి, పి. గజ్జరం, జిల్లా ఉపాధ్యక్షులు పి. రవీందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఆహాద్, భైంసా మండల అధ్యక్షులు గంగాధర్, వివిధ ఉన్నత పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, బి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు సునీల్ .రిటైర్డ్ ఉపాధ్యాయులు ఏ రాజేశ్వర్, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్, సాయి గౌడ్, సురేందర్, సూర్యకాంత్, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.





## ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ ద్వారా గ్రామపంచాయతీ, అంగన్ వాడి, సిసి రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి**

జిల్లాలో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్, 15వ ఆర్థిక సంఘం ద్వారా వివిధ అభివృద్ధి పనుల కొరకు మంజూరై చేపట్టిన పనులపై జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి కలెక్టర్ కార్యాలయములో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ ద్వారా గ్రామపంచాయతీ, అంగన్ వాడి, సిసి రోడ్డు తదితర పనులు చేపట్టడం జరిగిందని, అందులో ఇప్పటి వరకు అనుమతులు పొందిన అంగన్ వాడి భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనులకు భూ సమస్యలు ఉన్న వాటి వివరాలు అందించాలని, ఇంకా ప్రారంబించాల్సిన పనుల వివరాలు అంధించాలని తెలిపారు. పనులకు అదనంగా నిధులు అవసరమైతే వాటి వివరాలను తెలియజేయా లన్నారు. అదే విధంగా 15వ ఆర్థిక సంఘం ద్వారా చేపడుతున్న సబ్ సెంటర్ ల నిర్మాణాలను పూర్తి చేయాలని, పనుల పురోగతిని ప్రతివారం సమీక్షిస్తానని, అదే విధంగా అధికారులు కూడా క్షేత్రస్థాయి లో పనుల పురోగతిని పర్యవేక్షించడం తో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఇప్పటికే కొన్ని నిర్మాణ పనులు ప్రారంభించగ వాటిని ఈ ఆర్థిక సంవత్సరం చివరిలోగా పూర్తి చేయాలని అదే విధంగా టెండర్ దశలో ఉన్న వాటిని త్వరగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి శారద, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి పల్వన్ కుమార్, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్, ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా పటిష్టమైన బందోబస్తు

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,,**

సిద్దిపేట పట్టణం మోహింపుర శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా పోలీస్ అధికారులకు సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన సిద్దిపేట ఏసీపి మధు, ఈ సందర్భంగా సిద్దిపేట ఏసిపి మధు మాట్లాడుతూ 200 మంది పోలీస్ అధికారులు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. దేవుని దర్శనానికి వచ్చే ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటించి ప్రశాంతంగా ఉత్తర ద్వారం నుండి దేవుని దర్శించుకోవాలని సూచించారు. సాధారణ దర్శనం, విఐపి దర్శనం, వివి ఐపి దర్శనం, డోనర్స్ దర్శనం సపరేట్గా గ్యాలరీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, రూరల్ సీఐ శ్రీను, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ అంజయ్య, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదు...

### మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు..

**ప్రజా తీర్పు ప్రతినిధిజమ్మికుంట)**

జనవరి: 9 కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు పై వచ్చిన అభియోగాలను ఆయన తీవ్రంగా ఖండించారు. కేటీఆర్ ఏసీబీ విచారణలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు ని జమ్మికుంట పోలీసులు ముందస్తుగా వారి నివాసంలో హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బి నాయకులపై కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన కారు గ్యారెంటీలను ఆమలుపర్చడంలో విఫలమైందని అన్నారు. అధికారం శాశ్వతం కాదని మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డీతో సహా మూల్యం చెల్లించక తప్పదని ఆయన మండిపడ్డాడు.



## గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారు

**మహేశ్వరం నియోజకవర్గ (ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**

మహేశ్వరం మండలంలోని పడమటి తాండ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మాజీ సర్పంచ్ సభావత్ అనితా రవి నాయక్,?లింగ్యా నాయక్? గార్లతో కలిసి ప్రారంభించి గ్రామ ప్రజలకు అంకితం చేసిన మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి గారు. సబితా ఇంద్రారెడ్డి గారు మాట్లాడుతూ :- గతంలో కొన్ని సంవత్సరాలు గిరిజన సోదరులు తాండలను గ్రామ పంచాయతీలుగా చెయ్యలని చేసిన పోరాటాన్ని దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ గారు రాగానే తాండలను గ్రామ పంచాయతీలుగా చేసి వారి పాలన వారే నిర్వహించుకు నేటట్లు చేసిన ఘనత కేసీఆర్ గారిదేనని. అందులో భాగంగానే నాగరం గ్రామ పంచాయతీలో ఉన్న పడమటి తాండను గ్రామ పంచాయితీగా ఏర్పాటు చేయడం జరిగింది. తద్వారా గ్రామపంచాయతీకి కేటాయించిన నిధులతో తాండ రూపురేఖలు మారి పోయాయని,గత ప్రభుత్వంలోనే గ్రామ పంచాయతీలు అభివృద్ధి పథంలో నడిచాయని. ఈ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఏ ఒక్క గ్రామ పంచాయతీకి ఇవ్వలేకపోయిందని అన్నారు. తప్పనిసరి లోకల్ ఎలక్షన్స్ చెయ్యాల్సి వచ్చిన పరిస్తితి ఏర్పడిందని. కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశం లేనందున ఓటర్లను ప్రసన్నం చేసుకునే ఉద్దేశంతో మళ్ళీ రైతుబందు (రైతుబరోసా) ఇస్తామని మాయమాటలు చెప్తున్నారు. ఒకవేళ ఇచ్చిన ఎలక్షన్ కోసం ఒక్కసారే ఇస్తారని అన్నారు. సంపూర్ణ రుణమాఫీ చెయ్యనేలేదు,రెండు సార్లు రైతుబందు ఎగ్గొట్టారు. 15 వేలు ఇస్తామన్న రైతుబరోసా 12 వేలకు కుదించారని అని ఈ ప్రభుత్వం ఎగ్గొట్టే ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, BRS పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు,గ్రామ



ప్రజలు,ప్రింట్ మీడియా ఎలక్ట్రిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ముస్తాబైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం

### ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న విప్ ఆడ్లూరి లక్ష్మన్ కుమార్

**జగిత్యాల జనవరి 10 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి పుణ్యక్షేత్రం శుక్రవారం జరగనున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు సుందరంగా ముస్తాబయింది. వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వారం ద్వారాస్వామి వారిని దర్శించుకుంటే మోక్షం కలుగుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకానికి అనుగుణంగా ఉత్తర ద్వారా దర్శనానికి కావాల్సిన ఏర్పాట్లు అన్నింటిని పూర్తి చేశారు. ఆలయ అధికారి సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ఆలయాన్ని అందంగా ముస్తాబు చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లను వేశారు. వేడుకలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండే కాకుండా..రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వైకుంఠ ద్వార దర్శనానికి వచ్చే అవకాశం ఉంది. కావున భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని భక్తుల రద్దీకి సరిపడా లడ్డూ ప్రసాదాలు వసతుల కల్పనకు కావలసిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసినట్లు ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 5 గంటలకు శ్రీ మఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామిచే వైకుంఠ ద్వార దర్శనపూజ నిర్వహిస్తామని భక్తులు ప్రశాంత వాతావర ణం లో స్వామివారి దర్శన భాగ్యాన్ని పొందాలని విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆకాంక్షించారు.. శ్రీదేవి భూదేవి సమేత స్వామి వారి ఉత్సవ విగ్రహాలను వైకుంఠ ద్వారం నుంచి వచ్చే భక్తుల కోసం దర్శనానికి సిద్దం చేస్తున్నా రు. ఇదిలా ఉంటే ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సిఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో పెద్ద ఎత్తున పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో పాటు పలువురు ముఖ్య

# ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించాలి.

### కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల నెరవేర్చాలి ఎమ్మెల్యే రామారావు పటేల్

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ జనవరి 09)**



ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల హామీలను నెరవేర్చి ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. గురువారం బాసర మండల కేంద్రంలో 21 మందికి కళ్యాణ లక్ష్మి, ఇద్దరు లబ్ధిదారులకు షాది ముబారక్, 22 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం ఇచ్చిన లాగే కళ్యాణ లక్ష్మికి లక్ష రూపాయలు ఇస్తున్నారని, తులం బంగారం ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. రేషన్ కార్డులు లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారని ప్రభుత్వం మారితే తమ సమస్యలు తీరుతాయని భావించారని ఏడాది గడుస్తున్నా పేదలకు రేషన్ కార్డు ఇవ్వడం లేదన్నారు. పేదోడు గూడు లేక అష్ట కష్టాలు పడుతుంటే సర్వేల పేరుతో కాలయాపన చేస్తూన్నారని ఇందిరమ్మ ఇల్లు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. బాసర అభివృద్ధికి 42 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బాసర ఆలయ పునర్నిర్మాణ విషయంలో అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందన్నారు. గత పాలకుల వైఖరి మూలంగా బాసర అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేగా తాను సమస్యలపై పోరాటం చేస్తున్నానని, ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.

**సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ**

ఉపాధి హామీ నిధులు 11 లక్షల రూపాయలతో బాసర లో చేపట్టనున్న సి సి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనంతరం టాక్లి గ్రామంలో 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను ప్రారంభించారు.

**కేంద్రీయ విద్యాలయం కోసం తాత్కాలిక భవనం పరిశీలన**

బాసరలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కోసం దృష్టి సారించిన ఎమ్మెల్యే, త్వరలో విద్యాలయాన్ని ప్రారంభించేందుకు తాత్కాలిక భవనాలను పరిశీలించారు. విద్యార్థులకు అనువుగా ఉండే విధంగా భవన ఎంపిక చేసేందుకు ఆయన రెండుచోట్లకు వెళ్లి భవనాన్ని పరిశీలించి, అధికారులకు, స్థానిక నాయకులకు పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, తాజా మాజీ జెడ్పిటిసి సావలి రమేష్, మాజీ ఎంపీపీ విశ్వనాథ్ పటేల్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి పాండే, నాయకులు ప్రతాప్ రావ్, బిద్దు రమేష్, నారాయణరెడ్డి, మధు పటేల్, యోగేష్, తదితరులు పాల్గొన్నారు.




# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలి

### జిల్లా రవాణా శాఖాధికారి శ్రీనివాస్

### సూర్య గ్లోబల్ పాఠశాలలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

**జగిత్యాల జనవరి 10 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేస్తే ప్రమాధలు జరుగవని జీబ్రాక్రాసింగ్ భద్రత గురించి స్కూల్ యాజమాన్యం చక్కగా వివరించారని జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. జగిత్యాల జిల్లా కే0ద్రం లోని సూర్య గ్లోబల్ పాఠశాలలో జాతీయ రోడ్డు భద్రతామాసోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ మాట్లడుతూ జిబ్రాక్రాసింగ్ భద్రత, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు భద్రతా నియామాలు, ప్రాంతీయ చిత్రాలు చిన్నారులు చాలా బాగా చిత్రీకరించి, అవగాహన కల్పించడం ఆనంద దాయకమన్నారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం , మద్యం త్రాగి బండి నడపడం వలన జరిగే ప్రమాదాలను వివరించారు. హెల్మెట్ ధరించి వాహనం నడుపు తున్న వారిని అభినందిస్తూనే హెల్మెట్ ధరించని వారికి జరిమానాలు విధించాలన్నారు. వాహన దారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్నిగుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుం దన్నారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ట్రాఫిక్ ఎస్సై మల్లేశం మాట్లాడుతూ హెల్మెట్ ధరించిన వాహన దారులకు పూలుఅందించిఅభినందించారు. పాఠశాల డ్రైవర్ లకు హెల్మెట్ లను బహుమతిగా అందించారు. పాఠశాలలో ట్రాఫిక్ గురించి చిత్రాలను ప్రదర్శించిన చిన్నారులను అధ్యాపక బృందాన్ని డీటీఓ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్సై మల్లేశంఅభినందించారు. ఈ కార్యక్రమం ల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు, డైరక్టర్స్ హరిచరణ్ రావు, మౌనికరావు, రజిత , అసిస్టెంట్ మీటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రామారావు, ప్రమీల, అభిలాష్, రియాజ్, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు: KLR

### పెన్షన్లు మంజూరు అయ్యేలా చూడాలని కిచ్చెన్నకు వినతి

**మహేశ్వరం నియోజకవర్గం (ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని చక్కదిద్దుకుంటూ వస్తున్నామని మాజీఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. బడంగ్ పేట కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో KLRను కలిసి పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చు తూనే త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతుబంధు, పెన్షన్లు ఇస్తామన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్స్, అన్ని బకాయిల చెల్లింపులు చేసేలా ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క గారు చర్యలు చేపడుతున్నారని చెప్పారు. అనారోగ్యంతో ఉన్న మహిళను వెంటనే ఆస్పత్రిలో చేర్చి బాగోగులు చూడాలని కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. రోడ్లు, డ్రైనేజీ బాగు చేయాలని మామిడిపల్లి నాయకులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని కోరారు. వెంటనే స్పందించిన కేఎల్ఆర్... అధికారులతో మాట్లాడి సమస్యలు లేని నియోజకవర్గంగా మహేశ్వరాన్ని తీర్చిదిద్దాలని కోరారు.



# ఈ – ఔషధీ కార్యక్రమం పై శిక్షణ అవగాహన సదస్సు

**జగిత్యాల్ జనవరి 10 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

స్థానిక ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ అధ్యక్షతన జిల్లాలోని వై ద్యాధికారులు, ఫార్మసిస్టులు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కు ఈ - ఔషధీ కార్యక్రమం పై శిక్షణ అవగాహన సదస్సు జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మందులు సరఫరా చేయుటకు కనీసం మూడు నెలల ముందుగా సెంట్రల్ మెడికల్ స్టోర్ కు ఇండెంట్పెట్టుకోవాల్సిందిగా సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కనీసం 100 రకాల మందులు ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఏదైనా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎక్కువగా మెడిసిన్ ఉన్నట్లయితే జిల్లాలోని ఇతర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వాటిని ఇంటర్నల్ గా సరఫరా చేసుకోవచ్చని సూచించారు. పేషెంట్లకు ఇచ్చే ప్రతి ఒక్క మందు ఈ



ఔషధీలో ఎంటర్ చేయవలసిందిగా ఆదేశించారు. అదేవిధంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ డెలివరీలు చేయవలెననివైద్యాధికారులకు సూచించారు. జిల్లాలో గవర్నమెంట్ డెలివరీలు ప్రోత్సహించ వలేనని ఆదేశించారు. ఇందుకుగాను జిల్లా లోని మాతా శిశు సంరక్షణ కేంద్రం, కోరుట్ల ,మెట్పల్లి,ధర్మపురిలోని సామాజిక ఆసుపత్రులను వినియోగించుకోవాలని వాటికి పక్కనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి డెలివరీ కేసులను పంపించవలసిందిగా వైద్యాధికారులు చొరవ తీసుకొని వారి సిబ్బందికి ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా అన్ని కార్యక్రమల్లో 100% అచీవ్మెంట్ చేయవలసిందిగా ఆదేశించారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎన్ శ్రీనివాస్ డాక్టర్ ఏ శ్రీనివాస్ ,గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ సుమన్ మోహన్ రావు , ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ రామకృష్ణ వైద్యాధికారులు ఫార్మసిస్టులు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## సారథులుగా ప్రతీక్, ప్రియాంక




ఢిల్లీ వేదికగా ఈనెల 13 నుంచి మొదలుకాబోయే ఖోఖో ప్రపంచకప్ తొలి ఎడిషన్‌కు భారత్ సారథులను ప్రకటించింది. పురుషుల జట్టుకు ప్రతీక్ వాయికర్, మహిళల జట్టుకు ప్రియాంక ఇంగ్లె కెప్టెన్లుగా వ్యవహరించనున్నారు. జనవరి 13 నుంచి 19వ తేదీ వరకు జరిగే ఈ టోర్నీలో భారత పురుషుల జట్టు నేపాల్‌తో, మహిళల జట్టు దక్షిణ కొరియాతో జరిగే మ్యాచ్‌లతో టైటిల్ వేటను ఆరంభించనున్నాయి.

## స్టార్ పేసర్ మహ్మద్ షమీ జట్టులోకి రీ ఎంట్రీ ఇవ్వబోతున్నాడా..?




భారత క్రికెట్ ప్రేమికులు త్వరలో ఒక శుభవార్త వినే ఛాన్స్ ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ కంటే ముందు ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు టీమిండియా పేసర్ మహ్మద్ షమీ జట్టుకు అందుబాటులోకి వస్తాడని తెలుస్తోంది. 2023 నవంబర్‌లో ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ తర్వాత కుడి కాలు మడమకు గాయం కారణంగా షమీ జట్టుకు దూరమయ్యాడు. ఇప్పుడు ఇంగ్లండ్‌తో సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఫిబ్రవరి 6 నుంచి భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో షమీ రీ ఎంట్రీ ఇవ్వబోతున్నాడనే వార్తలు జోరందుకున్నాయి. కుడి మడమకు శస్త్రచికిత్స చేయించుకున్న షమీని నేషనల్ క్రికెట్ అకాడమీ వైద్య బృందం నిశితంగా పరిశీలిస్తోందని తెలిసింది. మడమ గాయం నయమైనా, మోకాలిలో స్వల్ప వాపు ఉండటం వల్లే బోర్డర్-గావస్కర్ ట్రోఫీకి అతడ్ని ఎంపిక చేయలేదని టాక్. షమీ గాయం నుంచి పూర్తిగా కోలుకుంటే ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక చేసే జట్లలో అతడికి చోటు కల్పించే అవకాశం ఉంది. షమీ ఫిట్‌నెస్ పరిశీలించేందుకు ఆయనతో ఎల్లప్పుడూ జాతీయ క్రికెట్ అకాడమీకి చెందిన ఫిజియో లేదా ట్రైనర్ ఉంటున్నారట.

# శ్రీలంక పర్యటనకు ఆస్ట్రేలియా జట్టు.. కెప్టెన్‌గా స్టీవ్ స్మిత్

శీలంక పర్యటన కోసం ఆస్ట్రేలియా గురువారం జట్టును ప్రకటించింది. శ్రీలంక పర్యటనలో ఆస్ట్రేలియా రెండు టెస్టులు ఆడనున్నది. ఈ రెండు మ్యాచులు గాలే స్టేడియంలోనే జరుగనున్నాయి. లంకలోని పిచ్‌లను దృష్టిలోపెట్టుకొని క్రికెట్ ఆస్ట్రేలియా ముగ్గురు స్పెషలిస్ట్ స్పిన్నర్లకు అవకాశం కల్పించింది. ఆసిస్ రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్‌కు లంక సిరీస్‌కు విశ్రాంతినివ్వగా.. స్టీవ్ స్మిత్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. దాదాపు 22 నెలల తర్వాత టెస్టుల్లో మళ్లీ కెప్టెన్‌గా వ్యవహరించబోతున్నాడు. చివరిసారిగా 2023 మార్చిలో ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్‌గా పని చేశాడు. భారత్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో మూడో టెస్ట్ తర్వాత ఉద్వాసనకు గురైన నాథన్ మెక్‌స్వీనికి మళ్లీ చోటు కల్పించింది. ఆస్ట్రేలియా ఇప్పటికే ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకుంది. జూన్ 11 నుంచి లార్డ్స్‌లో దక్షిణాఫ్రికాతో జరిగే ఫైనల్‌లో ఆస్ట్రేలియా తలపడనున్నది.

**యువ ఆటగాళ్లకు ఛాన్స్..**

ప్రస్తుత కెప్టెన్ కమ్మిన్స్ కొడుకు పుట్టడంతో స్మిత్‌కు





కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. ఆస్ట్రేలియా యువ ఆటగాడికి శ్రీలంక పర్యటనకు ఎంపిక చేసింది. 21 ఏళ్ల కూపర్ కొన్నోలీని ఎంపిక చేసింది. 16 మంది సభ్యుల జట్టులో ఏడుగురు స్పెషలిస్ట్, పార్ట్-టైమ్ స్పిన్ బౌలర్లు ఉన్నారు. ఎడమచేతి వాటం ఆల్ రౌండర్ కొన్నోలీ పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఆస్ట్రేలియాకు ప్రాతినిధ్యం వహించాడు. తొలిసారిగా టెస్టు జట్టులో చోటు దక్కించుకున్నాడు. స్పిన్నర్ నాథన్ లియాన్‌కు తోడుగా టాడ్ మర్ఫీ, మాథ్యూ కుహ్నెమాన్‌ను సైతం ఎంపిక చేసింది. స్కాట్ బోలాండ్, మిచెల్ స్టార్క్ ఫాస్ట్‌బౌలింగ్ భారాన్ని మోయనున్నారు. సీన్ అబాట్, బ్యూ వెబ్‌స్టర్ రూపంలో ఇద్దరు పేస్ బౌలింగ్ వేయగలిగిన ఆల్ రౌండర్లు ఉన్నారు. జోష్ ఇంగ్లిస్, అలెక్స్ కారీ కీపింగ్ చేయనున్నారు. భారత్‌తో జరిగిన సిరీస్‌లో రాణించిన శామ్ కాన్‌స్టాస్‌కు సైతం చోటు దక్కింది. శ్రీలంక పర్యటనలో రెండు టెస్టులతో పాటు ఒక వన్డే సైతం ఆడుతుంది. ఆ తర్వాత చాంపియన్స్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియా వెళ్లనున్నది. శ్రీలంక జట్టు ఐసీసీ ఈవెంట్‌కు అర్హత సాధించలేకపోయింది.

**శ్రీలంక పర్యటనకు ఆస్ట్రేలియా జట్టు**

స్టీవ్ స్మిత్ (కెప్టెన్), సీన్ అబాట్, స్కాట్ బోలాండ్, అలెక్స్ కారీ, కూపర్ కొన్నోలీ, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, ఉస్మాన్ ఖవాజా, శామ్ కాన్‌స్టాస్, మాట్ కుహ్నెమాన్, మార్నస్ లాబుస్‌చగ్నే, నాథన్ లియాన్,

## నాగల్‌కు కఠిన డ్రా ఆస్ట్రేలియా ఓపెన్



ప్రతిష్టాత్మక ఆస్ట్రేలియా ఓపెన్‌లో భారత టెన్నిస్ ఆటగాడు సుమిత్ నాగల్‌కు తొలి రౌండ్‌లోనే కఠిన ప్రత్యర్థి ఎదురయ్యాడు. గురువారం వెలువడిన మెయిన్ డ్రాలో భాగంగా మొదటి రౌండ్‌లో నాగల్.. ప్రపంచ 26వ నంబర్ ఆటగాడు థామస్ మకాచ్ (చెక్ రిపబ్లిక్)తో తలపడనున్నాడు. గత సీజన్ షాంఘై మాస్టర్స్‌లో ప్రపంచ రెండో నంబర్ ఆటగాడు కార్లోస్ అల్కారజ్‌ను థామస్ ఓడించాడు. ఇక ప్రస్తుతం ఏటీపీ ర్యాంకింగ్స్‌లో 96వ స్థానంలో ఉన్న నాగల్ గతేడాది ఈ టోర్నీలో రెండో రౌండ్‌కు చేరగా ఈ సీజన్‌లో మరోసారి సత్తా చాటాలని భావిస్తున్నాడు. ఇక ఈ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్లు అయిన జన్నిక్ సిన్నర్, అరీనా సబలెంక, మాజీ చాంపియన్ నొవాక్ జొకోవిచ్‌కు తొలి రౌండ్‌లో సులువైన ప్రత్యర్థులు ఎదురయ్యారు.



## స్టేడియాల పునరుద్ధరణ పనులపై ఐసీసీ నిఘా..!

వచ్చే నెలల్ చాంపియన్స్ ట్రోఫీలోని మ్యాచులకు ముందు టీమిండియా దుబాయిలో ప్రాక్టీస్ మ్యాచులు ఆడనున్నది. ప్రస్తుతం ఐసీసీ ప్రాక్టీస్ మ్యాచులకు సంబంధించిన షెడ్యూల్‌తో పాటు నాలుగు వేదికల్లో సదుపాయాల కల్పనపై పని చేస్తున్నది. అదే సమయంలో పాకిస్థాన్‌లో మూడు స్టేడియాల్లో జరుగుతున్న పునర్నిర్మాణ పనులపై ఐసీసీ నిఘా వేసింది.

## ది రాజా సాబ్ ప్లానింగ్ మాములుగా లేదుగా.. ఎవరూ ఊహించని ప్లేస్‌లో ప్రభాస్ సినిమా ఆడియో లాంచ్




కల్కి తర్వాత పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ నటిస్తోన్న చిత్రం ది రాజా సాబ్. మారుతి తెరకెక్కిస్తోన్న ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ లో నిధి అగర్వాల్, మాళవికా మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్మాత్మకంగా ది రాజా సాబ్ సినిమాను నిర్మిస్తోంది. ఇంతకు ముందు భారతీయ సినిమాలు విదేశాల్లో విడుదల కావడం అరుదుగా జరిగేది. అత్యధికంగా మలేషియా, సింగపూర్, దుబాయ్, అమెరికాలోని కొన్ని నగరాల్లో మాత్రమే భారతీయ సినిమాలు విడుదలయ్యేవి. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. భారతీయ సినిమాలు ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతున్నాయి. అంతే కాదు విదేశీ గడ్డపైనే రికార్డ్ కలెక్షన్స్ రాబడుతున్నాయి. ఇక ఇటీవల, భారతీయ సినిమాలు ఒక అడుగు ముందుకు వేసి తన సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లు, ప్రమోషనల్ ప్రోగ్రామ్‌లను విదే శాల్లో నిర్వహిస్తున్నారు. ఇటీవల రామ్ చరణ్ గేమ్ ఛేంజర్, బాలకృష్ణ డాకు మహారాజ్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్లు అమెరికాలోని డల్లాస్ లో అట్ట హాసంగా జరిగాయి. ఇప్పుడు పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ మరో అడుగు ముందుకేశాడు. ప్రభాస్‌కు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. గతంలో ఆయన నటించిన 'కల్కి' సినిమా ప్రమోషన్‌ను న్యూయార్క్‌లో ఘనంగా నిర్వహించారు. ఇప్పుడు ప్రభాస్ తన తదుపరి సినిమా ఆడియో లాంచ్ కార్యక్రమాన్ని జపాన్‌లో ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.



## చంపేస్తానంటూ బెదిరిస్తున్నాడు..అతనిపై కేసు పెట్టిన నిధి అగర్వాల్!

అందాల ముద్దుగుమ్మ నిధి అగర్వాల్ తాజాగా పోలీసులను ఆశ్రయించింది. గుర్తు తెలియని వ్యక్తి తనను సోషల్ మీడియా వేధికగా వేధింపులకు గురి చేస్తున్నాడంటూ, చంపేస్తానని బెదిరిస్తున్నాడని ఆమె పోలీసులకు తెలిపింది. తప్పకుండా ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరింది. ఇక ఇప్పటికే హనీరోజ్ కేసుపై విచారణ జరుగుతుండగా, మరో హీరోయిన్ పోలీసులకు ఫిర్యాదు చేయడం అందరినీ షాక్‌కు గురి చేస్తోంది. అందాల ముద్దుగుమ్మ నిధి అగర్వాల్ తాజాగా పోలీసులను ఆశ్రయించింది. ఎవరో తెలియని వ్యక్తి తనను సోషల్ మీడియా వేదికగా వేధిస్తున్నాడంటూ నటి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. గత కొన్ని రోజుల నుంచి ఆవ్యక్తి తనకు మెసేజ్ చేస్తూ చంపేస్తాను,రేప్ చేస్తాను అంటూ తనను వేధిస్తున్నాడంటూ ఆమె పేర్కొంది. మొదటల్లో ఇది టీజింగ్ అని పట్టించుకోలేదని. కానీ రోజు రోజుకు ఆయన వేధింపులు ఎక్కువ అవుతున్నాయని ఆమె పేర్కొంది. అతను తననే కాకుండా తన ఫ్యామిలీ మెంబర్స్‌ను కూడా టార్గెట్ చేసి బెదిరిస్తున్నాడని, దీంతో మానసికంగా చాలా కుంగిపోతున్నాను, అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఫిర్యాదులో వేధింపులకు గురి చేసిన చాటింగ్ స్క్రీన్ షాట్స్‌ను పోలీసులకు అందించినట్లు సమాచారం. ఇక ఓ వైపు హనీరోజ్ వివాదం కొనసాగుతుండగానే మరో హీరోయిన్ గుర్తు తెలియని వ్యక్తి వేధిస్తున్నాడంటూ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించడం చర్చానీయశం అయ్యింది. ఇక ఇస్మార్ట్ శంకర్ సినిమాతో మంచి పాపులారిటీ సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు సినిమాలో, రెబల్ స్టార్ ప్రభాస్ ది రాజా సాబ్ సినిమాలో నటిస్తోంది.

## అంతా గప్ చుప్..సినిమా విశేషాలను దాచిపెడుతున్న జక్కన్న..ఎందుకంటే?



ఎప్పుడూ తన సినిమా విషయాలగురించి ప్రస్తావించే దర్శక ధీరుడు రాజమౌళి, ఈ మధ్య తన సినిమా ప్రస్తావన వచ్చినా సరే ఆయన ఏం మాట్లాడటం లేదు. తన సినిమా విశేషాలను ఆయన చాలా గోప్యంగా ఉంచుతున్నారు. దీంతో తన అభిమానులందరూ ఏంటీ జక్కన్న ఈ మధ్య తన సినిమా విషయాలను పంచుకోవడం లేదని గతంలో తన సినిమాల విశేషాలను స్వయంగా అభిమానులతో షేర్ చేసుకునే వారు దర్శక ధీరుడు రాజమౌళి. సినిమా స్టార్ట్ అవ్వడానికి ముందు ప్రెస్‌మీట్ పెట్టి సినిమా విశేషాలు రివీల్ చేసేవారు. కానీ అప్‌కమింగ్ మూవీ విషయంలో మాత్రం ఈఫార్ములాను బ్రేక్ చేస్తున్నారు జక్కన్న. ఎస్-ఎస్ఎంబీ 29 గురించి ఎవరు మాట్లాడినా కర్ర తీసుకొని వెంటపడుతున్నారు. అసలు జక్కన్న ఎందుకిలా చేస్తున్నారు. బాహుబలి, ట్రిపులార్ సినిమాల విషయంలో ముందు నుంచి ఎక్స్‌పెక్టేషన్స్ క్రియేట్ చేశారు రాజమౌళి. సినిమా ఎనౌన్స్‌మెంట్ ను కూడా గ్రాండ్‌గా నిర్వహించారు. కానీ ఇప్పుడు ఎస్ఎస్ఎంబీ 29 విషయంలో మాత్రం కొత్త ట్రెండ్ ఫాలో అవుతున్నారు రాజమౌళి. సినిమాకు సంబంధించిన ప్రతీ విషయాన్ని సీక్రెట్‌గా మెయిన్‌టైన్ చేస్తున్నారు. ఇతర సినిమాల ఫంక్షన్స్‌లో కనిపించినా... మహేష్ మూవీ గురించి మాట్లాడేందుకు ఇష్టపడటం లేదు రాజమౌళి. గేమ్ ఛేంజర్ వేదిక మీద ఎస్-ఎస్ఎంబీ 29 ప్రస్తావన వచ్చినా... ఏ మాత్రం క్లూ ఇవ్వలేదు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020